www.quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY

తెలుగు దిన పత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 166 | గురువారం, మార్చి 07 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

## విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక



### మా ప్రభుత్వం జోలికి వస్తే

# అంతుచూస్తా

**వారు పదేళ్లు పాలిస్తే మాపై అప్పుడే విమర్శలా...**

- పాలమూరు బిడ్డ సీఎం కావడం తట్టుకోలేకపోతున్నారు
- రాష్ట్రం కోసం మోడీతో అయినా.. కెడితో అయిన కొట్లాడుతా..
- మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టా
- కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం
- కేసీఆర్‌ను గెలిపిస్తే ఏం చేయలేకపోయాడు
- కాలు ఇరిగిందని చెప్పి .. విమర్శలు చేస్తున్నాడు
- పాలమూరు వేదికగా ఎన్నికల శంఖం పూరించిన సిఎం రేవంత్

ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు.

వివరాలు 3లో



### రైతులకు అండగా

## రైతునేస్తం

**- కార్యక్రమానికి సీఎం రేవంత్ శ్రీకారం**

**హైదరాబాద్, (క్విక్ టుడే) :** రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ వారిని ఉన్నతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బుధవారం నాడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు పాల్గొన్నారు. రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించే వినూత్న కార్యక్రమమే 'రైతు నేస్తం'. దశలవారీగా 3 సంవత్సరాల్లో 2,601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు.

మిగతా 3లో...

## 18 నుంచి టెన్త్ పరీక్షలు

**- అందుబాటులోకి హాల్ టిక్కెట్లు**



**హైదరాబాద్, (క్విక్ టుడే) :** తెలంగాణలో మార్చి 18వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్షలు జరుగుతాయి. ఈ క్రమంలో మార్చి 7న పదో తరగతి పరీక్షల హాల్ టికెట్లను బోర్డు విడుదల చేయనుంది.

మిగతా 3లో...

### గ్రూప్ పరీక్షల

## షెడ్యూల్ విడుదల



**- జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ - ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష**

**- నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు**

**హైదరాబాద్, (క్విక్ టుడే) :** తెలంగాణలో నిరుద్యోగులకు శుభవార్త వచ్చింది. నియామక పరీక్షల తేదీలను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. గ్రూప్ 1, గ్రూప్-2, గ్రూప్-3 పరీక్ష తేదీలను బుధవారం నాడు టీఎస్ పీఎస్సీ ప్రకటిచింది. ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్ష నిర్వహించనున్నారు. నవంబర్ 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలను నిర్వహిస్తామని ప్రకటించారు.

మిగతా 3లో...

### 12నుంచి

## రంజాన్ మాసం

**- ఉద్యోగులకు వెసులుబాటు**



**హైదరాబాద్, (క్విక్ టుడే) :** ఈ నెల 12 మంగళవారం నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ముస్లిం ఉద్యోగులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తోన్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు విధుల నుంచి గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొంది. కాగా, నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి. ఇస్లాంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దివ్య గ్రంథమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించగా.. దీనికి ప్రతీకగానే ఈ మాసంలో ముస్లింలు కఠిన ఉపవాసాలు ఆచరిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు ముస్లింలు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రార్థనల్లో పాల్గొంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు.

### తొలిదశలో స్థలం ఉన్నవారికే

## ఆర్థిక సాయం

**భద్రాచలంలో 11న సీఎం చేతుల మీదుగా ఇళ్ల పథకం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడి**



**హైదరాబాద్, (క్విక్ టుడే) :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాము లోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇంది రమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరు పేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం

మిగతా 3లో...

### ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్

# ఆందోళన

## కాంగ్రెస్ నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు

**హైదరాబాద్, (క్విక్ టుడే) :** ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విపక్ష బిఆర్ఎస్ ఆందోళనకు దిగింది. గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నాయి.. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి

మిగతా 3లో...



### తెలంగాణపై సీఎం రేవంత్‌కు

## గౌరవం లేదు

**- ట్విట్టర్ వేదికగా కేటిఆర్ విమర్శలు**





**హైదరాబాద్, (క్విక్ టుడే) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ ట్విట్టర్ వేదికగా తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి తెలంగాణ ఆత్మ లేదు.. తెలం గాణపై గౌరవం అంతకన్నా లేదు అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. తెలంగాణ సోయి లేనోడు సీఎం కావడం మన ఖర్మ అని మండిపడ్డారు. తెలంగాణ ఆత్మగౌరవం విలువ తెలవనోడు సీఎంగా ఉండటం మన దౌర్భాగ్యం అని విమర్శించారు. నా తెలంగాణ దేనినైనా

మిగతా 3లో...

### వందరోజుల పాలనలో

## ఒరిగిందేమిటి

**- మోడీతో అలయ్ భలయ్ చేసుకున్న రేవంత్**

**- విమర్శలు గుప్పించిన సిద్దిపేట ఎమ్మెల్యే**

**హైదరాబాద్, (క్విక్ టుడే) :** సీఎం రేవంత్ వం ద రోజుల పాలన చూసి కాంగ్రెస్‌కు ఓటె య్యండి అని అంటున్నారని.. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఏమైందని సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. 'కాషాయ పేపర్‌పై మోడీకి లవ్ లెటర్ రాసిందు. కాంగ్రెస్‌ను కూడా మోసం చేసిందు. రాహుల్ ప్రధానిని తిడితే సీఎం రేవంత్ అలై బలై తీసు కున్నారు. మళ్లీ మోదీయే ప్రధాని అవుతారు

మిగతా 3లో...



### నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ


## ప్రారంభం

**మమతతో కలసి జెండా ఊపిన మోడీ**

**మెట్రోలో ప్రయాణిస్తూ ప్రజలకు అభివాదం**

**కోల్‌కతా, (క్విక్ టుడే) :** దేశంలో తొలి అండర్ రివర్ మెట్రో రైలును ప్రధాని మోదీ బుధవారం కోల్ కతాలో ప్రారంభించారు. కోల్‌కతా ఈస్ట్ వెస్ట్ మెట్రో కారిడార్ కింద హుగ్లీ నది దిగువన రైలు మార్గాన్ని నిర్మించారు. ఇందుకోసం రూ.120 కోట్ల ఖర్చు చేశారు. కోల్ కతా ఈస్ట్ వెస్ట్ మధ్య 16.6 కిలోమీటర్ల మేర మెట్రో మార్గాన్ని నిర్మించారు. 10.8 కిలోమీటర్లు భూగర్భంలో ఉంది. హావ్‌డా మైదాన్ నుంచి ఎస్ప్లెనెడ్ స్టేషన్ల మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఉన్న లైన్‌లో భాగంగా 520 మీటర్ల పొడవు గల అండర్‌వాటర్ మెట్రో టన్నెల్ నిర్మించారు. నదిలో ఈ దూరాన్ని మెట్రో రైలు 45 సెకన్లలో పూర్తి చేస్తుంది. ఈ సొరంగాన్ని నదీ గర్భానికి 16 మీటర్ల లోతులో, భూమి లోపలికి 32 మీటర్ల లోతులో నిర్మించారు. ఈ సొరంగం అంతర్గత వ్యాసం 5.5 మీటర్లుగా.. బాహ్య వ్యాసం 6.1 మీటర్లుగా ఉంది. హావ్‌డా నుంచి సీల్దాకు రోడ్డు మార్గంలో వెళ్లడానికి 90 నిమిషాల సమయం పడుతోంది. అండర్‌వాటర్ మెట్రో మార్గం ఏర్పాటుతో

మిగతా 3లో...



### 12న తెలంగాణకు

## హోంమంత్రి అమిత్ షా

**- బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వెల్లడి**

**హైదరాబాద్, (క్విక్ టుడే) :** దేశ ప్రజలే మోదీ కుటుంబ సభ్యులని ప్రధానమంత్రి నరేంద్రమోదీ చెప్పారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. బుధవారం నాడు బీజేపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఈనెల 12వ తేదీన తెలంగాణకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా వస్తున్నారని తెలిపారు. పోలింగ్ బూత్ స్థాయి నేతల సమావేశంలో అమిత్ షా పాల్గొంటారని చెప్పారు. దేశ వ్యాప్తంగా పేదలకు ఇళ్లు కట్టించిన మోదీకి సొంత ఇల్లు లేదన్నారు.

మిగతా 3లో...

## ఎల్ ఆర్ ఎస్‌పై భట్టి మాటలు..

# వట్టి మాటలేనా..

**ఉత్తమ్ ముచ్చట.. ఉత్త ముచ్చటేనా..!**
**గతంలో ఎల్ ఆర్ ఎస్‌పై కోర్టుకెళ్లిన కోమటిరెడ్డి.. ఇప్పుడు ఏ బార్లో తాగిపడుకున్నాడు**
**ఎల్ఆర్ఎస్ పేరుతో 20 వేల కోట్ల దోపిడికి కాంగ్రెస్ కుట్ర**
**జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి,**
**మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 5 (క్విక్ టుడే) :** ఎల్ ఆర్ ఎస్ పై ఉప ముఖ్యమంత్రి భట్టి మాటలు... వట్టి మాటలయ్యాయని.. ఉత్తమ్ కుమార్ మాట.. ఉత్త ముచ్చటేనని జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఎద్దేవా చేశారు. బారుకు వెళ్ళడమే తెలిసిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గతంలో ఎన్ ఆర్ ఎస్ పై కోర్టుకు వెళ్ళారని, మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం 20 వేల కోట్ల దోపిడీకి కుట్ర చేస్తే ఎక్కడకి పోతాడో చెప్పాలని వారు ప్రశ్నించారు. ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని క్లాక్ టవర్ సెంటర్లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక బీఆర్ఎస్ నాయకత్వం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీ ఛైర్మెన్ బండా నరేందర్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెసు అధికారంలోకి వస్తే ఎల్ఆర్ఎస్ రద్దు చేస్తామని తప్పుడు హామీ ఇచ్చి నేడు అధికారంలోకి రాగానే సామాన్య ప్రజలపై దాదాపు రూ.20 వేల కోట్ల బాదుడుకు కాంగ్రెస్ కుట్ర పన్నిందని వారు మండిపడ్డారు.

ఎల్ఆర్ఎస్ పై మాట మార్చిన కాంగ్రెస్ ను బొందపెట్టాలని ప్రజలు అనుకుంటున్నారని.. ఇక కాంగ్రెస్ కు గోరి కట్టే సమయం ఆసన్నమైందని అన్నారు. మేము చేస్తే సంసారం.. ఎదుటివారు చేస్తే వ్యభిచారం అన్నట్లు కాంగ్రెసు ప్రభుత్వం రెండు నాల్కల ధోరణిలో వ్యవహరిస్తోందని వారు అన్నారు. ఈ ఉత్తర కుమారుల పాలనలో తెలంగాణ ఎడారిగా మారుతుందని.. నీళ్లు లేక పొట్టకొచ్చిన పంటలను కాపాడుకునేందుకు రైతులు ట్యాంకర్లతో నీళ్ళు తెచ్చుకుంటున్నారని.. ఇంత జరుగుతున్నా గుంపుమేస్త్రీ ప్రభుత్వం ఏం చేస్తుందనీ వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో..రాష్ట్ర పార్టీ కార్యదర్శి.. నిరంజన్ వలి కల్లు గీత కార్పొరేషన్ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ కటికం సత్తయ్య గౌడ్ ,కనగల్ ఎంపీపీ కరీం పాషా, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్, చీర పంకజ్ యాదవ్ బొర్ర సుధాకర్ మాజీ మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ జడ్పిటిసి తండు సైదులు గౌడ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య, ఫరీదొద్దీన్, జమాల్ ఖాద్రి, మైనం శ్రీనివాస్, నార బోయిన బిక్షం పెతిక ఉమామహేశ్వర్, రావుల శ్రీనివాస రెడ్డి, మెరుగు గోపి,కౌన్సిలర్ లు యామా కవిత దయాకర్, మారగొని గణేష్.. పట్టణ పార్టీ అధ్యక్షులు బోనగిరి దేవేందర్, కార్యదర్శి సందినేని జనార్ధన్ రావు తిప్పర్తి నల్గొండ కనగల్ మండల పార్టీ అధ్యక్షులు పల్ రెడ్డి రవీందర్ రెడ్డి అయితగొని యాదయ్య దేప వెంకటరెడ్డి.. ఎంపీటీసీలు, సందీప్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పిన్నపరెడ్డి మధుసూదన్ రెడ్డి, దొంతం ఇంద్రసేన రెడ్డి, సుంకి రెడ్డి వెంకట్ రెడ్డి కందుల లక్ష్మయ్య తవిటి కృష్ణ,, బదుపుల శంకర్ వనపర్తి నాగేశ్వరరావు, గాలి రాధిక కంచర్ల విజయ పలువురు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీఓ వెంకటేశ్వరరావు ఉంటేనే

# అభివృద్ధి సాధ్యం

**- మా గ్రామాలను వచ్చిన చూసిన అధికారి ఆయనే - ఎంపీవోను కలిసిన వలస ఆదివాసి గ్రామాల ప్రజలు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** ఇంతవరకు వలస ఆదివాసి గ్రామాలను చూసిన అధికారి లేదని, కానీ ప్రస్తుతం పినపాక మండలానికి వచ్చిన ఎంపీఓ వెంకటేశ్వరరావు సమస్య తెలపగానే తమ గ్రామాలకు వచ్చారని, గతంలో తాగునీటి కోసం అనేక సమస్యలు పడ్డామని పినపాక మండలంలోని తొమ్మిది ఆదివాసి వలస గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పినపాక మండలం సుందరయ్య నగర్ గ్రామంలో తాగు నీటి సమస్యను తెలుసుకొని తమ గ్రామానికి వచ్చి వెంటనే స్పందించి సాయంత్రం వరకు అక్కడే ఉండి పనిచేసే తమ గ్రామానికి తాగునీరు అందించారని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం నాయకులు మడివి రమేష్ అన్నారు. ఆ నమ్మకంతోనే 9 గ్రామాల వలస ఆదివాసి ప్రజలం బుధవారం మధ్యాహ్నం పినపాక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ వెంకటేశ్వరరావును కలిసి సమస్యలు తెలిపామన్నారు. ఇలాంటి అధికారి ఉంటేనే తమ సమస్యలు దూరం అవుతాయని తెలియజేశారు. ఇంతకాలం తమ కష్టాలు విన్నవారు కానీ తీర్చిన వారు కానీ లేరన్నారు. ఎంపీఓ వచ్చిన అనతి కాలంలోనే సార్ కు చెబితే సమస్య తీరుతుంది అనే నమ్మకం మండలంలో కలిగిందన్నారు.

వారి సమస్యలు విన్న ఎంపీఓ వెంకటేశ్వరరావు స్పందిస్తూ వెంటనే గ్రామాలను సందర్శిస్తానని వారికి తెలియజేశారు. కొద్ది రోజుల్లోనే తాగునీటి సమస్యను పూర్తిగా జిల్లా అధికారుల మండల అధికారుల సమన్వయంతో పూర్తి చేస్తానని తెలియజేశారు. తాను కేవలం తన విధులు మాత్రమే నిర్వహిస్తున్నారని కొత్తగా గ్రామాలకు చేసింది ఏమీ లేదన్నారు. ఆయన ఉన్నాడు ఆయన విన్నాడు అనే నమ్మకం వలస గిరిజనులలో సైతం కల్పించారు సమస్య వినడమే కాదు వెంటనే స్పందించే అధికారికి ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంత గిరిజనులుగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వలస ఆదివాసి గ్రామాల ప్రజలు పాల్గొని ఎంపీవో కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్టీప్ పర్పస్ విధానాన్ని రద్దుచేసి

# పెండింగ్ వేతనాలను చెల్లించాలి

**గుండాల,క్విక్ టుడే,** గుండాల మండలంలోని 20 గ్రామ పంచాయతీ సంబంధించిన గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం గుండాల మండల కేంద్రంలో .ఈ సంధర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం జీ.వో.నెంబర్ 51ద్వారా తీసుకొచ్చిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గుండాల మండలం నూనెగూడెం గ్రామంలో పారిశుధ్య కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కార్మికుల వేతన బకాయిలు వెంటనే చెల్లించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శి రావులకోలు రమేష్ ను కోరారు.మండల పరిధిలోని గ్రామ పంచాయితీల్లో పారిశుద్ధ్య కార్మికులు, స్వీపర్స్,పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లుగా వివిధ కేటగిలలో సుమారు 134 మంది విధులు నిర్వహిస్తున్నారని గత బిఆర్ఎస్ ప్రభుత్వం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మెంట్ చేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, జి ఓ నెం. 51ద్వారా మల్టీ పర్పస్ విధానాన్ని తెచ్చి, ఉద్యోగాలకు భద్రత లేకుండా చేయటమే కాక, కేటగిరిలను రద్దు చేసి, అనుభవం లేని రకరకాల పనులను వారితో చేయించడం వల్ల, కార్మికులు ప్రమాదాలకు గురై అనేక మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. యస్ సి,యస్టీ, బిసి మైనార్టీలలోని అత్యంత నిరుపేద కుటుంబాల వారే గ్రామ పంచాయితీ కార్మికులుగా పనిచేస్తున్నారని,14 నెలలు గడచినా వేతనాలు రాక ఆర్థికంగా చాల ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి తమ సమస్యలు పరిష్కరించాలని గత ప్రభుత్వ కాలంలో 34 రోజులు సమ్మె చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన అందిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం గ్రామ పంచాయితీ కార్మికులకు గుదిబండగా మారిన మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి,ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ప్రతి నెల వేతనాలు చెల్లించాలని,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారి సమస్యలు పరిష్కారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయితీ కారోబార్ అమరవాది వెంకటేశ్వర్లు, పంప్ ఆపరేటర్ గూడయాకయ్య పారిశుధ్య కార్మికులు గూడ రాజు, అన్నెపర్తి గిరిబాబు పాల్గొన్నారు.

## సమర్థవంతమైన నాయకుడు

# నూకల నరసింహారెడ్డి

**నల్లగొండ పార్లమెంట్ నుంచి టికెట్ ప్రకటించాలి - బిజెపి జిల్లా మీడియా కన్వీనర్ పాలకూరి రవి గౌడ్**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 5 (క్విక్ టుడే) :** నల్లగొండ పార్లమెంట్ పరిధిలో మంచి జాతీయ భావజాలాలు కలిగిన మేధావులు బిజెపి పార్టీలో ఉన్నారని వారిలో ముందు వరుసలో వినిపిస్తున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ న్యాయవాది నూకల నరసింహారెడ్డి కి నల్లగొండ పార్లమెంటు స్థానాన్ని కేటాయించినట్లయితే మేమంతా పూర్తి సమయం కేటాయించి కష్టపడి తెలంగాణ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా అధిష్టానానికి నా వంతుగా విన్నపం తెలియజేస్తున్నాను పాలకూరి రవి గౌడ్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గత పది సంవత్సరాల నుండి చేపట్టినటువంటి అనేక సంక్షేమ పథకాల వల్ల బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందని అదేవిధంగా యువత, మహిళలు, రైతులు, అన్ని విధాలుగా రాణించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి ప్రజలందరూ ఈసారి భారతీయ జనతా పార్టీ అభ్యర్థికే మా ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ప్రజలు చర్చించుకుంటున్నారు అని గల్లీలో ఎవరున్నా ఢిల్లీలో మాత్రం బీజేపీ నే ఉండాలని ఇది ప్రజల చెప్పున్నటువంటి మాట అని ఆదిశగా నల్గొండ పార్లమెంటు పరిధిలో ప్రజలందరూ బిజెపికి ఓటు వేయడానికి అనుకూలంగా ఉన్నారని రవిగౌడ్ తెలియజేశారు. గత 40 సంవత్సరాల నుండి విద్యార్థి పరిషత్ లో పనిచేసి, నల్గొండ పట్టణంలో ప్రముఖ న్యాయవాదిగా పేరునటువంటి నూకల నరసింహ రెడ్డి కి ప్రజలతో మంచి సంబంధాలు ఉన్నాయి కాబట్టి అధిష్టానం ఆలస్యం చేయకుండా వెంటనే నల్గొండ పార్లమెంటు టికెట్ ను నూకల నరసింహారెడ్డి కి కేటాయించినట్లయితే క్షేత్రస్థాయిలో పనిచేయడానికి కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ అభిమానులు ప్రజలందరూ సిద్ధంగా ముందుకెళ్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను అని రవిగౌడ్ తెలిపారు.



## నూతన వ్యవసాయ పద్ధతులపై

# రైతులకు అవగాహన



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృశ్య శ్రావణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధాలపై "రైతు నేస్తం" ద్వారా అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజ నర్సింహ , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్రస్థాయి వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రైతులను ఉద్దేశి%శీ%చి మాట్లాడుతూ మన రాష్ట్రం లో కూడా రైతులకు ఉచిత పంటల బీమా పథకాన్ని వానాకాలం లో అమలు చేస్తామని ప్రకటించారు. దృశ్య శ్రవణం ద్వారా శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో వారి వ్యవసాయ క్షేత్రాలలో లేదా రైతు వేదికలోనైనా వివిధ పంటలలో చేపట్టవలసిన సస్య రక్షణ చర్యలను నూతన వ్యవసాయ విధానాలను చర్చించటం జరుగుతుందని తెలిపారు. దృశ్య శ్రవణంను రైతులు అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమం లో ఏడిఏ ఆలేర్ వెంకటేశ్వర్ రావు , గుండాల వ్యవసాయ అధికారి మోత్కూర్ వ్యవసాయ అధికారి స్వప్న, అడ్డగూడూరు వ్యవసాధికారి అరుణ, ఆలేరు డివిజన్ ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు లేక అద్దెకు తెచ్చుకుంటున్నారు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 5 (క్విక్ టుడే) :** పాపం బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు లేక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ని అద్దెకు తెచ్చుకుంటున్నాడో లేక అరువుకు తెచ్చుకుంటున్నాడో కెసిఆర్ తెలంగాణ సమాజానికి చెప్పాలిసిన అవసరం ఉన్నదని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మనిమద్దె పరమేష్ రాజ్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పదేళ్ల పరిపాలించిన దొంగ కెసిఆర్ పదవి లేక మూడు నెలలకే పాణం కోన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్నట్టు ఉన్నది. సీఎం రేవంతన్న ప్రతిపక్ష పార్టీలకు మూడు నెలలకే ముచెమటలు పట్టిస్తున్నాడు. వచ్చే 4 సంవత్సరాల 3 నెలల నాటికి, అధికారం లేక ఎన్ని గుండెలు ఆగిపోతాయో, ఎంత మంది ఐసీయూలో ఉంటారో చెప్పడం కష్టమే నన్నారు. మంద కృష్ణ మాదిగ, ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ దళితులపై మీకు ప్రేమ ఉంటే, దళితుల కోసం చేసే పోరాటంలో మీకు చిత్తశుద్ధి ఉంటే దళితులపై కాకుండా అగ్రవర్ణాల అభ్యర్థులు పై పోటీ చేయాలన్నారు. అగ్రవర్ణాల చేతిలో కీలు బొమ్మలు, తోలు బొమ్మలై దళితులపై పోటీ చేయడం సరి కాదు అని అన్నారు.దళితుల పట్ల చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. బీజేపీ, బి ఆర్ ఎస్, బి ఎస్ పి, పార్టీ లు సవితి తల్లి ప్రేమను ఒళకాబోస్తున్నాయి. ఎంతమంది ఏకమైన, ఎన్ని పార్టీలు ఒక్కటైనా వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ సీట్లు కైవసం చేసుకుంటుంది. రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అని అన్నారు.

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము

అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

(మొదటి పేజీ తరువాయి)

## తెలంగాణపై సిఎం రేవంత్‌కు గౌరవం లేదు

సహిస్తుంది కానీ.. ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే మాత్రం ఊరుకోదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. మోదీ సాక్షిగా తెలంగాణ ఆత్మగౌరవంపై రేవంత్ దాడి చేస్తున్నాడని కేటీఆర్ మండిపడ్డారు. గోల్ మాల్ గుజరాత్ మోడల్‌కు, గో÷–డలెన్ తెలంగాణ మోడల్‌తో పోలికెక్కడిది..? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఘనమైన 'గంగా జెమునా తెహజీబ్ మోడల్' కన్నా పేరిట చిచ్చు పెట్టే 'గోద్రా అల్లర్ల మోడల్' నీకు నచ్చిందా..? అని నిలదీశారు. నిన్న మొన్నటి దాకా గుజరాత్ మోడల్‌పై నిప్పులు చెరిగిన రేవంత్.. ఇవాళ ప్రధాని పక్కన సీటు ఇవ్వగానే.. ఆయన గురించి గొప్పలు మాట్లాడుతున్నారు. ఇదేం నీతి.. ఇదేం రీతి.. రేవంత్ అంటూ కేటీఆర్ దుయ్యబట్టారు.నాలుగుకోట్ల తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర తాకట్టు పెడతావా..?? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు కేటీఆర్.

## 12న తెలంగాణకు హోంమంత్రి అమిత్ షా

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన ఘనత మన ప్రధాని మోదీదేదని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్.. కొడుకునో కూతురునో ముఖ్యమంత్రి చేయడానికి పని చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలను వంచించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 6 గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. మహిళలకు 2500 రూపాయలు ఇస్తామని ఇవ్వటం లేదని చెప్పారు. అందరికీ రూ. 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆంక్షలు పెడుతున్నారని ధ్వజమెత్తారు. 200యూనిట్ల విద్యుత్ బిల్లు ఉచితంపై మాట తప్పారని చెప్పారు.

## ఎల్ఆర్ఎస్‌పై బిఆర్ఎస్ ఆందోళన

డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు. ఎల్ఆర్ఎస్ పై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఆందోళన బాట పట్టింది. ఎల్ఆర్ఎస్‌కు వ్యతిరేకంగా అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ నిరసనలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం ఉదయం అమీర్‌పేటలోని హెచ్ఎండీఏ కార్యాలయం వద్ద గులాబీ పార్టీ ధర్నాకు దిగింది.

## నదీగర్భ మెట్రోకు ప్రధాని మోడీ ప్రారంభం

ఈ ప్రయాణ సమయం 40 నిమిషాలకు తగ్గనుంది. అండర్ వాటర్ మెట్రో రైలు నడిచే మార్గంలో మొత్తం ఆరు స్టేషన్లు ఉండగా.. అందులో మూడు భూగర్భంలోనే ఉన్నాయి. అండర్ వాటర్ మెట్రో రైలు ప్రయాణం కోల్‌కతా వాసులకు కొత్త అనుభూతిని కలిగించనుంది. కోల్‌కతాలోని మరిన్ని మెట్రో మార్గాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభిస్తారు. హౌరా మైదాన్–ఎస్ప్లానేడ్ మెట్రో మార్గం, కవి సుభాస్–హామంత ముఖోపాధ్యాయ మెట్రో మార్గం, తరటాలా–మజెర్‌హట్ మెట్రో మార్గం, రూబీ హాల్ క్లినిక్–రాంవాడి మెట్రో మార్గం వంటి తదితర మెట్రో లైన్‌లను ప్రధాని మోదీ ప్రారంభించారు. మెట్రోలో ప్రయాణిస్తూ మరో మెట్రోలోని ప్రయాణికులకు అభివాదం చేశారు ప్రధాని మోదీ. మోదీతో పాటు పశ్చిమ బెంగాల్ బీజేపీ అధ్యక్షుడు సుకాంత మజుందర్, ప్రతిపక్ష నేత సువేందు అధికారి, పలువురు మెట్రో అధికారులు రైల్‌లో ఉన్నారు. మార్చి 7 నుంచి ఈ సర్వీస్‌లు ప్రయాణికులకు అందుబాటులోకి రానున్నట్టు రైల్వే అధికారులు వెల్లడించారు. ఇప్పటికే కోల్‌కత్తాలో ఓ కీలక ప్రాజెక్ట్‌ని గతేడాదే ప్రారంభించారు ప్రధాని మోదీ. గతేడాది ఏప్రిల్‌లో అండర్ వాటర్ టన్నెల్‌లో ట్రైన్ సర్వీస్‌లను ప్రారంభించారు.

## తొలిదశలో స్థలం ఉన్నవారికే ఆర్థిక సాయం

ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు. బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.

## వందరోజుల పాలనలో ఒరిగిందేమిటి

అన్నట్లుగా రేవంత్ మాట్లాడారు. రాహుల్ గాంధీయే ప్రధాని అవుతే మోదీ అవసరం ఏముంది నీకు. దేశంలో కాంగ్రెస్ గెలవదని చెప్పకనే చెప్పిండు. రాహుల్ గాంధీ గుజరాత్ మోడల్ నిరంకుశమైనదని చెబుతున్నారు. ఆ గుజరాత్ మోడల్ కావాలని రేవంత్ అంటున్నారు. రాహుల్, సోనియా ఆశీర్వాదం కంటే మోదీ ఆశీర్వాదం కోసం ఎక్కువ ప్రయాస పడుతున్నారని అంటూ వ్యాఖ్యలు చేశారు. వందరోజుల్లో చేస్తామన్న హామీలు అమలు చేస్తేనే ఓటు అడిగే హక్కు ఉంటుందన్నారు. 2లక్షల రుణమాఫీ, 15వేల రైతు భరోసా, 24గంటల ఉచిత కరెంట్ ఇవ్వకుండా మాట తప్పారన్నారు. వడ్లకు బోనస్ ఇస్తామన్నారని.. కానీ ఇవ్వలేదన్నారు. ఏవీ ఇవ్వకుండా కాంగ్రెస్ ఎలా ఓటు అడుగుతుందని ప్రశ్నించారు. ట్యాంకర్‌లు పెట్టి పొలాలకు నీళ్లు పట్టించే దుస్థితి వచ్చిందన్నారు.

## 18 నుంచి టెన్త్ పరీక్షలు

ఇప్పటికే పాఠశాలలకు విద్యార్థుల ప్రింటెండ్ హాల్ టికెట్లను పదో తరగతి పరీక్షల బోర్డు పంపించింది. అయితే వెబ్ సైట్ నుంచి కూడా హాల్ టికెట్లను డౌన్లోడ్ చేసుకునేందుకు వీలు కల్పించింది. పదో తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా టెన్త్ పరీక్షల కోసం 2,676 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈసారి 5,08 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు టెన్త్ పరీక్షలు జరగనున్నాయి. మరోవైపు, మార్చి 18వ తేదీనే ఇంటర్ పరీక్షలు ముగియనున్నాయి.

పదో తరగతి పరీక్షల షెడ్యూల్ – మార్చి 18: ఫస్ట్ లాంగ్వేజ్(తెలుగు, కాంపోజిట్ కోర్సు)
మార్చి 19: సెకండ్ లాంగ్వేజ్( హిందీ) మార్చి 21: థర్డ్ లాంగ్వేజ్ (ఇంగ్లీష్)
మార్చి 23: మ్యాథమెటిక్స్ మార్చి 26: సైన్స్ పేపర్ –1(ఫిజిక్స్)
మార్చి 28: సైన్స్ పేపర్ –2(బయాలజీ) మార్చి 30: సోషల్ స్టడీస్
ఎప్రిల్ 1: ఒకేషనల్ కోర్సు (సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్),
ఎప్రిల్ 2: ఒకేషనల్ కోర్సు(సంస్కృతం, అరబిక్ రెండో పేపర్)

## గ్రూప్ పరీక్షల షెడ్యూల్ విడుదల

గ్రూప్ 1 ప్రిలిమ్స్ జూన్ 9న నిర్వహించనున్నారు. గ్రూప్–1 మెయిన్స్ పరీక్షలు అక్టోబర్ 21 న ప్రారంభం కానున్నాయి.తెలంగాణ వచ్చి పదేళ్లు అవుతున్నా, ఒక్కసారి కూడా గ్రూప్–1 పోస్టులు భర్తీ కాలేదు. గత నోటిఫికేషన్ రద్దు చేసి, మొత్తం 563 పోస్టుల భర్తీకీ కమిషన్ ఫిబ్రవరి 19న నోటిఫికేషన్ విడుదల చేసింది. డిగ్రీ అర్హత ఉన్నవారు గ్రూప్–1 ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. గత నోటిఫికేషన్ సమయంలో దరఖాస్తు చేసుకున్నవారు తాజా నోటిఫికేషన్ కు ఎలాంటి ఫీజు కూడా చెల్లించాల్సిన అవసరంలేదు. సరైన అర్హతలున్న అభ్యర్థుల నుంచి ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14న సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తులు స్వీకరించనున్నారు.

## రైతులకు అండగా రైతునేస్తం

ఇందుకోసం రూ. రూ.97 కోట్లు కేటాయించారు. మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం రూ. 4.07 కోట్లు విడుదల చేసింది ప్రభుత్వం. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, రైతులకు చేదోడు వాదోడుగా డిజిటల్ ప్లాట్ ఫారం ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చలు జరపనున్నారు. గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవటం, తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవటానికి అవకాశం ఉంటుంది.

# మా ప్రభుత్వం జోలికి వస్తే అంతుచూస్తా

- వారు పదేళ్లు పాలిస్తే మాపై అప్పడే విమర్శలా
- పాలమూరు బిడ్డ సిఎం కావడం తట్టుకోలేకపోతున్నారు
- రాష్ట్రం కోసం మోడీతో అయినా..కెడితో అయిన కొట్లాడుతా
- మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టా
- కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం
- కెసిఆర్‌ను గెలిపిస్తే ఏం చేయలేకపోయాడు
- కాలు ఇరిగిందని చెప్పి ..విమర్శలు చేస్తున్నాడు
- బిఆర్ఎస్ ప్రభుత్వ చిక్కుముల్లు విప్పతున్నాం
- 30వేల ఉద్యోగాల భర్తీతో యువతకు భరోసా కల్పించాం
- పాలమూరు వేదికగా ఎన్నికల శంఖం పూరించిన సిఎం రేవంత్



**మహబూబ్‌నగర్,మార్చి6:** ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన తమ ప్రభుత్వం జోలికొస్తే అంతు చూస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హెచ్చరించారు. బుధవారం మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన 'పాలమూరు ప్రజాదీవెన' సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పదవులు కాదు కార్యకర్తలే శాశ్వతమని ఎప్పుడూ నేతలకు చెబుతూ ఉంటా. సామాన్య కార్యకర్త నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించా. ప్రధాని మోదీకి వినతిపత్రం ఇస్తే కొందరు విమర్శిస్తున్నారు. తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని అడగాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిగా నాపై ఉంది. ఘర్షణ వైఖరి ప్రభుత్వాల మధ్య ఉండొద్దనే వినతిపత్రం ఇచ్చాం. అడిగిన పనులు చేయకపోతే చాకిరేవు పెడతాం. తెలంగాణ అభివృద్ధికి మోదీ సహకరించకపోతే అన్ని రాష్ట్రాలు తిరిగి మరీ కేంద్రంపై పోరాటం చేస్తా. కేటీఆర్, హరీశ్‌రావును చూస్తే.. భారాస 'బిల్లా రంగా సమితి' అనిపిస్తుంది. పాలమూరు ప్రజలు ఇచ్చిన అండతో దేశంలోని మోదీ, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతా. పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసే బాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. వంశీచందర్‌రెడ్డిని ఎంపీగా, జీవన్‌రెడ్డిని పాలమూరు శాసనమండలి అభ్యర్థిగా గెలిపించండి. కృష్ణా జలాలు రాయలసీమకు తరలించుకు పోతుంటే కేసీఆర్ ఏం చేశారు? త్వరలోనే పేదవాడి సొంతింటి కల నెరవేర్చేందుకు ఈనెల 11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించబోతున్నాం. తొలి విడతలో ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు మంజూరు చేస్తాం. 11 వేలకు పైగా ఖాళీలతో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చాం. కేసీఆర్ వేసిన చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతూ నిరుద్యోగులకు న్యాయం చేస్తున్నాం. 3 నెలలుగా విశ్రాంతి లేకుండా సచివాలయానికి వెళ్తూ ప్రజా సమస్యలపై చర్చిస్తున్నాం అన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా, మోదీ ప్రధానిగా పదేళ్లు ఉండొచ్చు.. కానీ, ఇందిరమ్మ రాజ్యం, పేదోళ్ల ప్రభుత్వం వస్తే ఆరు నెలలు కూడా ఉండనీయరట. ఇదెక్కడి న్యాయం? ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని పడగొడతామనడం.. దేశానికి మంచిదా? విజ్ఞులు, మేధావులు ఆలోచన చేయాలని సిఎం అన్నారు. దుర్మార్గమైన రాజకీయాలకు పాతరేయాలి. పాలమూరు పేద బిడ్డ ఈ రాష్ట్రాన్ని పాలించకూడదా? ఈ ప్రభుత్వాన్ని పడగొట్టే దమ్ము ఎవరికీ లేదు.. మా జోలికొస్తే అంతు చూస్తాం. నల్లమల నుంచి తొక్కుకుంటూ వచ్చి కేసీఆర్‌ను రోడ్డుకు ఈడ్చా. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుంది. తెలంగాణలో 14 ఎంపీ సీట్లు కాంగ్రెస్ గెలవాలి.. రాహుల్‌గాంధీ ప్రధాని కావాలి' అని సీఎం అన్నారు. ఇకపోతే రాష్ట్ర ప్రయోజనాల కోసం మోదీతో అయినా.. కేడీతో అయినా కొట్లాడుతానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

తెలంగాణ అభివృద్ధిపై మాత్రమే ప్రధానితో మాట్లాడానని అన్నారు. సీఎంగా నా బాధ్యత నిర్వర్తించాను. మర్యాద ఇవ్వడంలో మన సంస్కృతిని నిలబెట్టానని స్పష్టం చేశారు. దీనిని కూడా కొందరు రాజకీయ పబ్బం కోసం వాడుకుంటున్నారని మండిపడ్డారు. నిధులు ఇవ్వకపోతే బీజేపీని చాకిరేవు పెట్టి ఉతికి ఆరేస్తా. కేంద్రంతో సంఘర్షణ వైఖరితో తెలంగాణకు నష్టం జరుగుతుంది. మోదీతో అయినా కేడీతో అయినా కొట్లాడుతాను. ప్రధాని హోదాలో పాలమూరుకు మోదీ ఏం ఇచ్చాడు?' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు వేదికగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించారు. కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండని కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజాదీవెన సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. '2009లో మనం కేసీఆర్‌ను గెలిపించి లోక్‌సభకు పంపాం. కెసిఆర్ పాలనలో పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా వచ్చిందా? పాలమూరును దేశంలో ఆదర్శ జిల్లాగా ఆభివృద్ధి చేస్తా. ఎమ్మెల్సీ అభ్యర్థిగా జీవన్‌రెడ్డిని గెలిపించండి. పాలమూరు పిల్లగాడు సీఎం అయ్యాడని కేసీఆర్‌లో అక్కసు ఉంది. ఇంట్లో పడితే కేసీఆర్ రెస్ట్ తీసుకోకుండా.. కాంగ్రెస్ పార్టీని తిడుతున్నాడు. కేసీఆర్ చిక్కుముళ్లను ఒక్కొక్కటిగా విప్పుతున్నాం. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని పడగొడతానంటావా? పాలమూరు బిడ్డలు చదువుకోలేదా? పాలమూరు బిడ్డలు అగ్గి కణికలై పోరాడుతారు' అంటూ కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. తమ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 30 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలిచ్చామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెగా డీఎస్సీతో టీచర్ల నియామకానికి తెరలేపామన్నారు. అలాగే ప్రతి నెలా ఒకటవ తేదీనే ఉద్యోగులకు జీతాలు వేస్తున్నామని సీఎం రేవంత్ చెప్పారు. కాంగ్రెస్ పాలనపై రాష్ట్రమంతా చర్చ జరుగుతోంది. కార్యకర్తలే మనకు ముఖ్యం. కార్యకర్తల వల్లే మనం అధికారంలో ఉన్నాం. కాంగ్రెస్ పాలనపై ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. 2006లో ప్రజల అండతో జడ్పీటిసి అయ్యాను 2009, 2014లో కొడంగల్ ఎమ్మెల్యే అయ్యాను 2018లో మల్కాజిగిరిలో లోక్‌సభ సభ్యుడిని అయ్యాను. నాటి కష్టంతోనే నేను పీసీసీ చీఫ్ అయ్యానని అన్నారు. పాలమూరు బిడ్డలు నన్ను గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారు' అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇదిలావేంటే రాష్ట్రంలో మరో 20 ఏండ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ ప్రజా దీవెన సభలో మాట్లాడిన ఆయన.. తెలంగాణలో ప్రజా పాలన ఉందన్నారు. ఏ ఊరుకెళ్లినా ప్రజలు సంతోషంగా ఉన్నారని చెప్పారు. అప్పులకు మిత్తికట్టుకుంటూ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. అప్పుల పాలు చేసిన రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామన్నారు. దేశంఈ స్థితిలో ఉండటానికి కారణం సోనియగాంధీనే అన్నారు. కేసీఆర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో పొత్తు పెట్టుకునే పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వాన్ని కూల్చుతామంటూ పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ఉద్దండపూర్ రిజర్వాయర్ నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పిస్తామని చెప్పారు.కేసీఆర్ ధనిక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చాడని మంత్రి జూపల్లి కృష్ణారావు ధ్వజమెత్తారు . ఓట్లడిగే హక్కు బీఆర్ఎస్ నాయకులు కోల్పోయారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 20 శాతం కూడా పూర్తి కాలేదన్నారు. కేసీఆర్ పాలనలో అవినీతి ఆకాశానికి, ప్రజాస్వామ్యాన్ని పాతాళానికి పడిపోయాయని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలో ఉద్యోగాలు, చదువులు గాలికిపోయాయని విమర్శించారు. కృష్ణాజలాలపై రాష్ట్రానికి హక్కులు ఇవ్వకుండా కేంద్రం తగవులు పెడుతోందన్నారు. పాలమూరు రంగారెడ్డి పథకానికి జాతీయ హోదా ఇవ్వని బీజేపీకి ఓట్లడిగే నైతిక హక్కు లేదన్నారు.

## యాదగిరి గుట్ట, ఆలేరు పీఎస్‌లను సందర్శించిన సీపీ తరుణ్ జోష్





**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :**

రాచకొండ కమిషనరేట్ పరిధిలో పోలీసు స్టేషన్లలో సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ తరుణ్ జోషి ఐపిఎస్ బుధవారం యాదాద్రి జోన్ పరిధిలోని యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్, యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయం కంట్రోల్ రూమ్, ఆలేరు పోలీస్ స్టేషన్ ను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ వారిని దర్శించుకున్నారు. అనంతరం అధికారులు, సిబ్బందితో మాట్లాడి యాదగిరి గుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీ ల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. యాదాద్రి దేవాలయ సెక్యూరిటీ ఏర్పాట్లు సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ యాదాద్రి రాజేశ్ చంద్ర ఐపిఎస్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సీఎం కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :**

ఈ నెల 9వ తేదీన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని కండ్లకోయలో ఐటీ టవర్ కు కేటాయించిన స్థలంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్వాక్రా మహిళలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ సభా ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు.

## బీఎస్పీ పార్టీని లేకుండా చేయాలని కాంగ్రెస్, బీజేపీ కుట్ర

**ఆర్ఎస్‌పీ వెంటే బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర శ్రేణులు - బీఎస్పీ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇటికాల అంబేడ్కర్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** రానున్న పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పొత్తుల్లో భాగంగా కలిసి పోటి చేయాలనీ, బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎస్. ప్రవీణ్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని బీఎస్పీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ పక్షాన సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని జిల్లా అధ్యక్షులు ఇటికాల అంబేడ్కర్ అన్నారు. బీఎస్పీ పార్టీని లేకుండా చేయాలని కాంగ్రెస్, బీజేపీ కుట్ర పన్నినట్లు ఆయన ఆరోపించారు. మహనీయుల ఆశయాల సాధనకు అనుగుణంగా మాన్య శ్రీ కాన్షీరామ్ చూపిన మార్గంలో రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. మా ప్రయాణం లో రాజకీయ పరంగా ఏ చిన్న అవకాశం ఉన్న దానిని ఉపయోగించుకొని ముందుకు వెళ్లాలనే ఆలోచనతో పనిచేస్తామని అన్నారు. అదే విధంగా ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో బీఎస్పీ బలోపేతమే లక్ష్యంగా పనిచేస్తమని, ఆయన అడుగుజాడల్లో




నడుస్తామని అన్నారు. ఈ రోజు ఈ పొత్తును వ్యతిరేకిస్తున్న సో కాల్డ్ పీపుల్ మిడిమిడి జ్ఞానంతో విమర్శలు చేస్తున్నారని. వారికి ఏ మాత్రం రాజకీయ సిద్దంత పరమైన అంశాల పట్ల అవగాహన లేక అలా మాట్లాడుతున్నారని తెలిపారు. బీఎస్పీ ప్రజా క్షేత్రంలో ప్రజల దగ్గరకి వెళ్తుందని కొంతమంది ఐఏఎస్ అధికారులమంటూ చెప్పుకుని చేసిందేమీ లేదని అన్నారు. రాజకీయంగా ఒక జాతీయ పార్టీ అధినేతను ప్రశ్నించే ముందు మీరూ ఏం చేశారో తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని అన్నారు. బీఎస్పీ పార్టీ ని లేకుండా చేయాలని కాంగ్రెస్, బిజెపి లు పన్నిన కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. నీలి జెండా తోనే నా ప్రయాణం అని అగ్రవర్ణ పార్టీలకు చెక్ పెట్టిన బీఎస్పీ చీఫ్ ప్రవీణ్ కుమార్ తోనే మా ప్రయాణం అని తేల్చి చెప్పారు.

# పురుషులతో సమానంగా మహిళలు

## మహిళలను గౌరవించే దేశం మాత్రమే అభివృద్ధి చెందుతుంది
## గవర్నర్ తమిళసై సౌందరరాజన్
## బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో మహిళా దినోత్సవం





**హైదరాబాద్, క్విక్ టుడే :** ఈ రోజుల్లో పురుషులతో సమానంగా మహిళలు పోటీపడుతున్నారని తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందరరాజన్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బిట్స్ పిలాని హైదరాబాద్ క్యాంపస్ లో రాచకొండ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు విధ్యార్థులు, మహిళా అధికారులు మరియు పోలీసు విభాగాలకు చెందిన ఇతర సిబ్బంది సదస్సుకు హాజరై కుటుంబం మరియు సమాజంలో మహిళల పాత్రను వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర గవర్నర్ శ్రీమతి తమిళసై సౌందర రాజన్ మాట్లాడుతూ.. భారతదేశం శతాబ్దాల తరబడి అనుసరించిన మాతృస్వామ్య వ్యవస్థను గుర్తు చేస్తూ, దానిని కొనియాడారు. ఒక మహిళగా జన్మించడం చాలా అదృష్టమని అభిప్రాయపడ్డారు. ఒక పురుషుని జీవితంలో తల్లిగా, సోదరిగా, భార్యగా, స్నేహితురాలుగా స్త్రీలు బహుళ పాత్రలు పోషిస్తారు కాబట్టి పురుషులు వారి జీవితంలో మహిళలు లేకుండా మనుగడ సాగించలేరని అన్నారు. మహిళల్లో సంకల్ప శక్తి ఎక్కువగా ఉందని, ఏదైనా సాధించగలరని అన్నారు. తన విద్య, వృత్తిపరమైన ఎదుగుదలలో, ప్రజా సేవా రంగంలో ప్రవేశించి గవర్నర్ పదవి వరకూ చేరుకోవడంలో పడిన కృషిని పేర్కొన్నారు. తన కుటుంబం నుండి తనకు లభించిన సహకారాన్ని ఆమె వివరించారు. వారి జీవితంలొ ఎదుర్కొన్న రంగు, ఎత్తు వంటి రకరకాల వివక్షలను, వారి ప్రతిభను ప్రదర్శించడంలో ఎదురైన అవరోధాలను అధిగమించిన తీరును వివరించారు. మహిళా అధికారులందరూ పోలీసు శాఖలో భాగమై సమాజానికి చేస్తున్న కృషిని అభినందించారు. మహిళలు డాక్టరు, న్యాయవాదులుగా, ఉపాధ్యాయులుగా మాత్రమే కాక పోలీసు అధికారులుగా కూడా సమర్థవంతంగా పని చేయగలరని, గృహ హింస మరియు వైవాహిక వివాదాలలో బాధితులైన మహిళలకు కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు మహిళా పోలీసు అధికారులు అనేక రకాల విధులను నిర్వహించగలరని గవర్నర్ పేర్కొన్నారు. మహిళా అధికారులందరూ తమ పూర్తి శక్తితో పని చేయాలని సూచించారు. మహిళలు తమ కలల సాకారం కోసం అహర్నిశలూ పాటుపడాలని సూచించారు. శ్రీమతి అభిలాష బిస్త్ ఐపిఎస్, డైరెక్టర్ తెలంగాణ స్టేట్ పోలిస్ అకాడెమీ గారు మాట్లాడుతూ.. మహిళలు గతంలో అనేక సంఘాల్లో ఇంటిలో సవాళ్లను ఎలా ఎదుర్కొంటున్నారో వివరించారు. గతంలో మహిళలు ఆరుబయట పని చేసేవారు కాదని, పరిస్థితులు మారాయని, ఇప్పుడు అన్ని విధాలుగా తమ సత్తా చాటేందుకు ముందుకు వస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అన్ని రంగాల్లో పురుషుల కంటే మహిళలు మెరుగ్గా రాణిస్తున్నారని అన్నారు. మహిళలు తమ జీవితం అంటే చదువు, వృత్తి, అభిరుచులు, వివాహం, స్వతంత్రంగా ఉండటం తదితర విషయాలపై నిర్ణయాలు వారే తీసుకోవాలన్నారు. మహిళా అధికారులందరూ ధైర్యంగా ఉండాలని, మహిళలు పలు రంగాలలో సాధిస్తున్న విజయాలు రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. రాచకొండ కమిషనర్ శ్రీ తరుణ్ జోషి ఐపీఎస్ గారు మాట్లాడుతూ.. మహిళా దినోత్సవం సందర్భంగా తమ గళాన్ని వినిపించిన వక్తలందరినీ అభినందించారు మరియు మహిళా అధికారులు మరియు సిబ్బంది పురుషుల కంటే తక్కువ కాదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో తల్లి మొదటి స్నేహితురాలు, గురువు అని, తల్లి ద్వారానే ప్రతీ ఒక్కరూ ప్రపంచానికి పరిచయం అవుతారు అని, సమాజాన్ని అర్థం చేసుకుంటారని పేర్కొన్నారు. పురుషుల కంటే స్త్రీలకు నిబద్ధత ఎక్కువ కాబట్టి ఏదైనా సాధించగలరని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖలో వేల మంది మహిళలు సమర్థవంతంగా పని చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. మహిళా అధికారులందరూ తమ వృత్తిపరమైన బాధ్యతలను గౌరవంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజీగిరి పద్మజ ఐపీఎస్, డీసీపీ అడ్మిన్ ఇందిర, డీసీపీ వుమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, డీసీపీ మహేశ్వరం సునీత రెడ్డి, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, బాలీవుడ్ నటి తనాజ్ ఇరానీ, ఫ్యాషన్ డిజైనర్ శిల్ప రెడ్డి, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ వైస్ చైర్మన్ వెంకటేష్ సంగం, జనరల్ సెక్రెటరీ సతీష్ వడ్లమాని, కోశాధికారి గగన్ కోహ్లీ, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి లతో పాటు పలువురు విద్యార్థులు, మహిళా పోలీసులు, రాచకొండ కమిషనరేట్‌లోని పలువురు మినిస్టీరియల్ సిబ్బంది , ఔట్ సోర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్పీ-బీఆర్ఎస్ పార్టీల మధ్య
# పొత్తు సిగ్గుచేటు
### - కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :** బీఎస్పీ–బీఆర్ఎస్ పార్టీల మధ్య పొత్తు సిగ్గుచేటను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా నాయకులు పోలే జయకుమార్ విమర్శించారు. బుధవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కెసిఆర్ దొరల పాలనపై నిరంతరం విమర్శలు చేసి, గత ప్రభుత్వ విధానాలను ఎండగట్టిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ఇప్పుడు కెసిఆర్ లో కనిపించే మంచి ఏమిటని ప్రశ్నించారు. బీఎస్పీ పార్టీని కెసిఆర్ దగ్గర తాకట్టు పెట్టాడని ధ్వజమెత్తారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విధానాల వలన గత శాసనసభ ఎన్నికల్లో బీఎస్పీ రాష్ట్రంలో ఒక్క సీటు కూడా గెలవలేదని అన్నారు. బీఎస్పీ– బీఆర్ఎస్ పొత్తు వలన కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి నష్టం లేదని పేర్కొన్నారు. ఎల్ఆర్ఎస్ పై బిఆర్ఎస్ పార్టీ ఆందోళనలు చేయడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే ఎల్ఆర్ఎస్ ను తీసుకు వచ్చిందని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ ఎస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోపిడికి పాల్పడిందని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే జీర్ణించుకోలేక బీఆర్ఎస్ అనేక ఆరోపణలు చేస్తున్నదని విమర్శించారు. ఈ విలేకరుల సమాజంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడికార్తిక్, తోలకొప్పుల గిరి, కత్తుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## యాసంగిలో పెరగనున్న వరి దిగుబడి


**నిజామాబాద్,మార్చి6:** ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటిస్తున్నప్పటికీ కొనుగోలు కేంద్రాలపై చివరిదాక దోబూచులాడుతు ఒడడం అన్నదాతకు శాపమవుతోంది. ఈ సారి కూడా రైతులు వ్యవసాయశాఖ నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా ఆయా పంటలను సాగుచేశారు. అన్ని ప్రాజెక్ట్‌ల్లో సాగునీటి నిల్వలు పుష్కలంగా ఉండడం, భూగర్భ జలాల లభ్యత కూడా ఆశించిన మేరకు ఉండడంతో రైతులు యాసంగి పంటలపై పెద్దఎత్తున ఆశలు పెట్టుకొని సాగుకు ఉపక్రమించారు. ప్రభుత్వం ఇప్పటి వరకు వరి కొనుగోలు కేంద్రాలపై స్పష్టమైన విధి విధానాలను, మార్గదర్శకాలను జారీ చేయకపోవడం వరి రైతును తీవ్రనిరాశకు గురిచేస్తోంది. పంట దిగుబడి వచ్చే సమయానికి మరింత గందరగోళం ఏర్పడే అవకాశం ఉందని పలువురు పేర్కొంటున్నారు. పంటలను కొనుగోలు చేసే వ్యవహారంపై ప్రభుత్వం కొన్ని నిబంధనలను పకడ్బందీగా అమలు చేయతలపెట్టింది. ఉమ్మడి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లపై స్పష్టత కానరావడం లేదు. గతంలో లాగా ఊరూరా కొనుగోలు కేంద్రాలు ఉండకపోవచ్చని అంటున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయంపైనే కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఉంటుందని అంటున్నారు.



## ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడిగా చింత పవన్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మార్చి 5. (క్విక్ టుడే ) :** ఎన్ఎస్ యుఐ నల్లగొండ పట్టణ అధ్యక్షులుగా చింత పవన్ ను నియమించారు. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఎన్ఎస్ యుఐ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షుడిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య ఆధ్వర్యంలో చింత పవన్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, ఎన్ ఎస్ యు ఐ అసెంబ్లీ అధ్యక్షుడు మనిమద్దే సాయిరాం, టౌన్ ఉపాధ్యక్షుడు టోనీ, ఎన్ ఎస్ యు ఐ నల్గొండ జనరల్ సెక్రెటరీ మురళి పాల్గొన్నారు.

## నిర్ణీత గడువు లోపు ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి



**మేడ్చల్ కలెక్టరేట్, క్విక్ టుడే :** స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ధరణి దరఖాస్తులను నిర్ణీత గడువు లోపు సమస్యలను పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం ఘట్కేసర్ మండల తహసీల్దారు కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ లో ధరణి దరఖాస్తుల సమస్యల పరిష్కార విధానాన్ని అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఇందులో భాగంగా ఘట్కేసర్ లో ఏర్పాటు చేసిన సేవ కేంద్రాన్ని తనిఖీ చేసి దరఖాస్తుల ప్రక్రియను పర్యవేక్షించి, అదనపు కలెక్టర్ అధికారులకు, ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి రికార్డులను పరిశీలించి, క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో నిర్దేశిత సమయంలోగా ధరణి మాడ్యూల్స్ ప్రకారం చర్యలు చేపట్టాలన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాలలో ఘట్కేసర్ తహసీల్దార్ రజని ,సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలెక్టర్ తో పినపాక ఎమ్మెల్యే భేటీ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, క్విక్ టుడే :**

భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ ఆఫీస్ లో పినపాక నియోజకవర్గం సమస్యల పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ప్రియాంక అలతో పినపాక నియోజకవర్గం రోడ్లు, పలు సమస్యల గురించి భేటీ ఐనా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నియోజకవర్గం అభివృద్ధి లో నిర్లక్ష్యం వహించకుండా అన్నింటి లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ముందు ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టీజేఎస్ లో చేరిన బిఎస్పి నాయకులు




**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి5 ( క్విక్ టుడే ) :** తెలంగాణ జన సమితి పార్టీ విధానాలు నచ్చి నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ బీఎస్పీ నాయకులు జి నాగేశ్వరరావు, మునుగోడు నియోజకవర్గ నాయకులు మల్గా యాదయ్య, నారీ బలరాజు తెలంగాణ జన సమితి పార్టీలో చేరారు. రాష్ట్ర పార్టీ కార్యాలయం నాంపల్లిలో ప్రొఫెసర్ కోదండరాం పార్టీ కండువలు కప్పి ఆహ్వానించి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. నల్గొండ జిల్లా పార్టీ బలోపేతం చేయుటకు కృషి చేయాలని కోరినారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రొఫెసర్ కోదండరాం నాయకత్వంలో తెలంగాణ జన సమితి తెలంగాణ ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేర్చుటకు అవినీతి లేని ఆత్మ గౌరవ సమాజం కోసం పనిచేస్తున్న తెలంగాణ జన సమితిలో ఉద్యమకారులు మేధావులు నిరుద్యోగ యువతీ యువకులు తెలంగాణ జన సమితిని మరింత బలోపేతం చేయుటకు పార్టీలో చేరాలని కోరినారు. భవిష్యత్తులో మండల గ్రామస్థాయిలో నిర్మాణము చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరినారు . త్వరలోనే బీఎస్పీ నాయకులు కార్యకర్తలు చాలామంది టీజేఎస్ లో చేరుతారని అన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశం కల్పించాలి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి, మార్చి 5 (క్విక్ టుడే) :** పార్లమెంట్ ఎన్నికలో నల్లగొండ పార్లమెంటు స్థానం నుంచి తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ రాజ్యసభ సభ్యులు, బిజెపి పార్లమెంట్ బోర్డ్ మెంబర్ డాక్టర్ . లక్ష్మణ్ ను బిజెపి నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్ కలిసి అభ్యర్థిత్వం పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మదగొని శ్రీనివాస్ గౌడ్ , గిరిజన మోర్చ రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ నాయక్ బిజెపి నాయకులు రావిరాల వెంకట్ , గుజ్జుం వెంకన్న, దాసరి సాయి తదితరులు ఉన్నారు.

# 11న కలెక్టరేట్ వద్ద మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

## పెండింగు బిల్లులు చెల్లించాలని సీఐటీయూ డిమాండ్

**నల్లగొండ జిల్లా ప్రతినిధి, (క్విక్ టుడే) :**
పెండింగు బిల్లులు, వేతనాలకై మార్చి 11న నిర్వహించనున్న కలెక్టరేట్ ధర్నాకు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి పోలే సత్యనారాయణ లు కార్మికులకు పిలుపునిచ్చారు.బుధవారం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నల్లగొండ పట్టణంలో వివిధ పాఠశాలలను సందర్శించి మార్చి 11 సోమవారం కలెక్టరేట్ ధర్నా ను జయప్రదం చేయాలని కార్మికులను కోరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు గత ఐదు నెలల నుంచి బిల్లులు, 9 నెలల నుంచి కోడిగుడ్ల బిల్లులు సుమారు 7 నెలల వేతనాలు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు అప్పులు తెచ్చిన దగ్గర వడ్డీలు కట్టలేక పస్తులు ఉండి విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనాలను అందిస్తున్నారని దీనివలనే పాఠశాలలో డ్రాపుఅవుట్స్ తగ్గాయని, మరియు



హాజరు శాతం పెరుగుతుందని అనేక నివేదికలు తెలియజేస్తున్నాయని అన్నారు. కానీ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు సరైన సమయాలలో బిల్లులు ఇవ్వడం లేదని వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను, వేతనాలను చెల్లించి అంగన్వాడీ కేంద్రాల మాదిరిగా ప్రభుత్వమే గుడ్లను సరఫరా చేయాలని, వంటకు సరిపడా గ్యాస్ ను ప్రభుత్వమే పూర్తిగా సబ్సిడీపై ఇవ్వాలని, కాటన్ దుస్తులను డ్రెస్ కోడ్ గా ఇవ్వాలని, ప్రొసీడింగ్ ఆర్డర్స్, గుర్తింపు కార్డులను, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉదయం రాగిజావా, అల్పాహారం తయారు చేస్తున్న కార్మికులకు అదనంగా వంట పాత్రలు, పారితోషకాలు ఇవ్వాలని కోరారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పదివేల వేతనం అమలు చేయాలని కోరారు. పెరుగుతున్నదాలకు అనుగుణంగా మెనూ చార్జీని 25 రూపాయలకు పెంచాలని, కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని, డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు, వేతనాలపై జరిగే ఈ ధర్నాకు పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, కర్నే రమణమ్మ ,దండ పుష్పలత, వేముల ఇందిర, భాషపాక గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నఫళంగా ఢిల్లీ వెళ్లిన పురంధేశ్వరి..

## చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు టెన్షన్

**హైదరాబాద్ :** వచ్చే ఎన్నికల్లో ఏపీలో టీడీపీ-జనసేనతో బీజేపీ పొత్తు ఉంటుందా? లేదా? దీనిపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. పొత్తు ఉంటుందని ఒకవైపు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చెబుతుంటే బీజేపీ రాష్ట్ర నేతలు మాత్రం తమ నిర్ణయాన్ని ఎటూ తేల్చడం లేదు. పొత్తులపై నిర్ణయాన్ని నానుస్తూనే.. ఒంటరిగా బరిలోకి దిగితే రిజల్ట్ ఎలా ఉండబోతుందనే దానిపై కూడా తర్జనభర్జనలు పడుతోంది. ఇలాంటి సమయంలో బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి ఉన్నఫళంగా ఢిల్లీ వెళ్లడం ఇప్పుడు సంచలనంగా మారింది.నిజానికి దగ్గుబాటి పురం ధేశ్వరి ఇవాళ నంద్యాల పర్యటనకు వెళ్లాల్సి ఉంది. నం ద్యాలకు చెందిన బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ ఇన్‌ఛార్జి భూమా కిశోర్ రెడ్డి ఇటీవల బీజేపీకి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో అక్కడికి వెళ్లి పరిస్థితులను సెట్ చేయాలని అనుకున్నారు. కానీ అకస్మాత్తుగా అధిష్ఠానం నుంచి పిలుపు రావడంతో చివరి నిమిషంలో నంద్యాల పర్యటనను రద్దు చేసుకుని ఢిల్లీ వెళ్లారు. ఏపీ ఎన్నికల



సన్నద్ధతతో పాటు, అభ్యర్థుల ఖరారుపై బీజేపీ హైకమాండ్‌తో చర్చించేందుకు పురంధేశ్వరి ఢిల్లీ వెళ్లినట్లు తెలుస్తోంది.బీజేపీతో పొత్తు కొనసాగుతుందని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మొదట్నుంచి చెబుతున్నారు. కానీ బీజేపీ మాత్రం పొత్తులపై తమ నిర్ణయాన్ని ఇంకా వెల్లడించలేదు. అధిష్ఠానానికే ఆ నిర్ణయాన్ని వదిలేశారు. ఇదిలా ఉంటే.. ఇటీవల బీజేపీ రాష్ట్ర నాయకత్వం.. అన్ని జిల్లాల ముఖ్య నేతలతో సమావేశమైంది. పార్టీ బలాబలాలతో పాటు.. వచ్చే ఎన్నికల బరిలో ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై చర్చించింది. వీటి ఆధారంగా ఓ నివేదికను రూపొందించి అధిష్ఠానానికి సమర్పించారు. ఇది లా ఉంటే.. త్వరలోనే బీజేపీ రెండో విడత ఎంపీ అభ్యర్థుల జా బితా విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా అభ్యర్థులు ఉండే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే వచ్చే ఎన్నికల్లో సొంతంగా పోటీ చేయాలా? పొత్తు పెట్టుకోవాలా? అనే అంశంపై చర్చించేందుకు పురంధేశ్వరిని ఢిల్లీ పిలిపించినట్లు తెలుస్తోంది.
బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి ఢిల్లీ వెళ్లడంతో చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లో టెన్షన్ మొదలయ్యింది. పొత్తులపై బీజేపీ హైకమాండ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందోనని ఉత్కంఠగా ఎదురుచూస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే చంద్రబాబు నివాసానికి వెళ్లిన పవన్ కళ్యాణ్..

# తొలి విడతలో సొంత స్థలం

## ఉన్న వారికే ఇందిరమ్మ ఇండ్లు

**హైదరాబాద్ :** ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారంటీలలో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలు చేశాం. ఈ నెల 11న భద్రాచలం రాములోని సన్నిధిలో ఐదవ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నిరుపేదలకు నిలువ నీడను కల్పించడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షల సహాయం అందించడానికి అవసరమైన కార్యచరణను ప్రారంభించిందన్నారు.బుధవారం సచివాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ అధికారులతో ఇందిరమ్మ ఇండ్లపై మంత్రి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తొలి విడతగా ఈ సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని పర్యవేక్షిస్తారని చెప్పారు. తొలి విడతలో సొంత స్థలం కలిగిన వారికి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ.5 లక్షల రూపాయలు మంజూరు చేయనున్నామని, 400 చదరపు అడుగులకు తక్కువ కాకుండా ఇండ్లను నిర్మించాలని, హాలు, బెడ్ రూమ్ తో పాటు వంటగది, బాత్ రూమ్ తప్పనిసరిగా ఉండాలన్నారు.మహిళల పేరుపైన ఇండ్లను మంజూరు చేస్తామని, ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి ఆహార భద్రత కార్డు ఆధారంగా లబ్దిదారుల ఎంపిక చేస్తారన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి



సంభందించిన మార్గదర్శకాలను వెంటనే విడుదల చేయాలని అధికారులకు సూచించారు.

# బ్రహ్మంగారు ఎప్పుడో చెప్పారు..

## తిరుపతిని రాజధానిగా ప్రకటించండి

## : చింతా మోహన్

**హైదరాబాద్ :** ఏపీ రాజధాని అంశంలో ఇప్పటికీ ప్రజలు అయోమయంలోనే ఉన్నారు. అధికార వికేంద్రీకరణ పేరుతో మూడు రాజధానులను కొనసాగిస్తామని అధికారిక వైసీపీ చెబుతూంటే.. అమరావతినే రాజధానిగా కొనసాగించాలని టీడీపీ డిమాండ్ చేస్తుంది. ఇలాంటి సమయంలో కాంగ్రెస్ సీనియర్ నేత చింతా మోహన్ కీలక వ్యాఖ్యలు చేశారు. అందరికీ ఆమోదయోగ్యంగా తిరుపతిని ఏపీ రాజధానిగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.70 ఏండ్ల క్రితం మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయినప్పుడు ఆంధ్ర రాష్ట్రానికి తిరుపతిని రాజధాని చేయాలని ఎన్జీ రంగా ఆనాడే ప్రతిపాదించారని చింతామోహన్ గుర్తుచేశారు. కానీ అప్పట్లో కర్నూలును రాజధానిగా చేశారని అన్నారు. ఆ తర్వాత దాన్ని కూడా మార్చేశారని తెలిపారు. ఈ 70 ఏండ్లలో ఏపీ రాజధానిని ఐదు సార్లు మార్చేశారని అన్నారు. తిరుపతిలో అనేక మౌళిక వసతులు ఉన్నాయని.. దాన్నే రాజధానిగా ప్రకటిస్తే ఆమోదయోగ్యంగా ఉంటుందని అన్నారు.తిరుపతిలో ఏర్పేడు నుంచి రాపూరు దాకా లక్ష ఎకరాల ప్రభుత్వ భూమి ఖాళీగా ఉందని.. ఇక్కడ అయితే రైతులకు పరిహారం కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని తెలిపారు. అలాగే ఖండలేరు వల్ల నీటి కొరవ కూడా లేదని తెలిపారు.



హైదరాబాద్ కంటే కూడా తిరుపతిలో మంచి వాతావరణం ఉందని.. ఏడు విశ్వవిద్యాలయాలు, ఏడు జాతీయ రహదారులతో అన్ని సదుపాయాలు ఉన్నాయని అన్నారు.

# కూలిన శిక్షణ విమానం..

## మహిళా పైలట్‌కు గాయాలు



**భోపాల్:** శిక్షణ విమానం కూలింది. ఈ ప్రమాదంలో మహిళా పైలట్ గాయపడింది. మధ్యప్రదేశ్‌లోని గుణాలో ఈ సంఘటన జరిగింది. చైమ్స్ ఏవియేషన్ అకాడమీకి చెందిన విద్యార్థిని బుధవారం ఒంటరిగా విమానం నడిపింది. విమాన ఇంజిన్‌లో సమస్యను గుర్తించిన ఆ మహిళా పైలట్, గుణ ఎరోడ్రోమ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్ కోసం అనుమతి కోరింది. ఈ క్రమంలో విమానంపై నియంత్రణ కోల్పోయింది. దీంతో రన్ వేకు సమీపంలో ట్రైనర్ ఫ్లైట్ కూలిపోయింది. ఆ విమానంలో ఉన్న మహిళా పైలట్ ఈ ప్రమాదంలో గాయపడింది.
కాగా, ఈ విషయం తెలిసిన వెంటనే పోలీస్, ఫైర్, అంబులెన్స్ సిబ్బంది ప్రమాద సంఘటనకు చేరుకున్నారు. గాయపడిన మహిళా పైలట్‌ను గుణ జిల్లా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. సింగిల్ ఇంజిన్ విమానం సెస్నా 172లో తలెత్తిన సమస్య ఈ ప్రమాదానికి కారణమని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# గుండెకు మేలు చేసే స్నాక్స్‌ను ట్రై చేయండిలా..!

**హైదరాబాద్ :** టేస్ట్‌తో పాటు పలు ఆరోగ్య ప్రయోజనాలను అందించే స్నాక్స్ కోసం చూసేవారికి పలు ప్రత్యామ్నాయాలున్నాయి. పోషక విలువలను అందించడంతో పాటు కడుపు నిండిన భావన కలిగించే స్నాక్స్ ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కొవ్వులు, షుగర్, సాల్ట్, ప్రాసెస్డ్ స్నాక్స్‌కు బదు లు హెల్దీ స్నాక్స్‌ను ఎంజాయ్ చేయ వచ్చు. పండ్లు, కూరగాయలు, నట్స్, సీడ్స్, తృణధాన్యాలతో తయారుచేసిన స్నాక్స్ రుచితో పాటు ఆరోగ్యానికీ మేలు చేస్తాయి. ఇక గుండెకు మేలు చేస్తూ బరువు తగ్గే ప్రక్రియకు ఊతమిచ్చే ఐదు ఆరోగ్యకర స్నాక్స్‌ను ప్రయత్నించవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. వీటిలో ముందుగా వేయించిన శనగలు గుండెకు మేలు చేయడంతో పాటు బరువు తగ్గేందుకూ సాయపడతాయి.



వేయించిన శనగల్లో మెగ్నీషియం, పొటాషియం వంటివి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉండటంతో అవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. వీటిలో చాట్ మసాలా, ధనియాల పౌడర్, బ్లాక్ పెప్పర్ వంటివి వేసి టేస్టీ స్నాక్‌ను ఆస్వాదించవచ్చు. ఇక హార్ట్‌కు మేలు చేసే ఐదు స్నాక్స్‌ను పరిశీలిస్తే..

# ఆర్టీసీ బస్సుల్లేక విద్యార్థుల అవస్థలు..

## ట్రాక్టర్‌లో స్కూల్‌కు..



**జోగులాంబ గద్వాల :** ఆర్టీసీ బస్సుల్లేక విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. సకాలంలో పాఠశాలలకు చేరుకునేందుకు ప్రయివేటు వాహనాలను ఆశ్రయిస్తున్నారు. కొంత మంది విద్యార్థులైతే ట్రాక్టర్‌లో స్కూల్‌కు బయల్దేరారు. ఈ ఘటన అలంపూర్ నియోజకవర్గంలో వెలుగు చూసింది.వివరాల్లోకి వెళ్తే.. రాజోలి మండల పరిధిలోని మాన్‌దొడ్డి గ్రామంలో ఉన్న జడ్పీహెచ్ఎస్ పాఠశాలకు సమీప గ్రామాల నుంచి విద్యార్థులు తరలివస్తుంటారు. పచ్చర్ల గ్రామం నుంచి విద్యార్థులు రోజు ఆర్టీసీ బస్సులో పాఠశాలకు వెళుతుంటారు. అయితే గత నాలుగైదు రోజుల నుంచి బస్సు సరిగ్గా రావడం లేదు. ఉదయం 11:40 అయినా కూడా ఆర్టీసీ బస్సు రాకపోవడంతో చివరకు ట్రాక్టర్‌లో ఎక్కి పాఠశాలకు వెళ్లారు విద్యార్థులు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

# కేరళ పాఠశాలలో ఏఐ పంతులమ్మ పాఠాలు..

## దేశంలోనే తొలిసారి..

**హైదరాబాద్ :** చాట్‌జీపీటీ వంటి ఏఐ టూల్స్ రాకతో కొలువుల కోత తప్పదనే ఆందోళన వ్యక్తమ వుతోంది. ఇప్పటికే పలు కంపెనీలు చాట్ జీపీటీ సేవలను వినియో గించ ుకుం టు న్నాయి. ఈ క్రమంలోనే తాజాగా న్యూ టెక్నాలజీ టీచర్లనూ రీప్లేస్ చేసే సింది.దేశంలోనే తొలి సారి ఏఐ ఆధారిత టీచరమ్మ కేరళలో ప్రత్యక్షమైంది. కేరళ రాజధాని తిరువన ంతపురంలో ఓ స్కూల్లో ఈ టెక్నాలజీ కలిగి ఉన్న మహిళా టీచర్‌ను ప్రవేశపెట్టారు. కొచ్చికి చెందిన ఓ స్టార్టప్, మేకర్‌ల్యాబ్స్ అభివృద్ధి చేసిన ఏఐ టీచర్ అక్కడి పాఠశాలలో సేవలు అందిస్తోంది. భారతీయ సంస్కృతి ఉట్టిపడేలా చీర కట్టులో ఈ ఏఐ పంతులమ్మ విద్యార్థులకు చకచకా పాఠాలు బోధించింది. అంతే కాదు వారి సందేహాలను కూడా నివృత్తి చేసింది.కాగా, మేకర్‌ల్యాబ్స్ ఎడ్యూటెక్ ప్రవేశపెట్టిన ఈ ఏఐ పంతులమ్మ పేరు ఐరిస్ . మొత్తం మూడు భాషల్లో మాట్లాడగలదు. ఈ ఏఐ ఆధారిత టీచర్ దేశంలో మొట్టమొదటి మానవరూప రోబోట్ ఉపాధ్యాయురాలిగా నిలిచింది.



# మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల బరిలో బీఆర్ఎస్ : నిరంజన్ రెడ్డి



**హైదరాబాద్ :** ఉమ్మడి మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల బరిలో బీఆర్ఎస్ పోటీ చేయనున్నట్లు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రకటించారు. ఒకట్రెండు రోజుల్లో అభ్యర్థిని ఖరారు చేస్తావ ని తెలిపారు.మొత్తం ఓట్లు 1445 మంది ఉండగా, బీఆర్ఎస్ తరపున పార్టీ బీ ఫారం మీద గెలిచింది 1006 మంది అని పేర్కొన్నారు. వివిధ కారణాల చేత అనర్హత వేటు, మరణించిన వారు పోగా 850 పై చిలుకు ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ వారేనని తెలిపారు. దీంతో స్థానిక సంస్థల శాసనమండలి ఎన్నికల్లో ఖచ్చితంగా బీఆర్ఎస్ పార్టీనే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలసికట్టుగా కృషిచేద్దాం అని నిరంజన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## 'విద్యుదుత్పత్తిలో రామగుండం అగ్రగామి'



**జ్యోతినగర్ :** థర్మల్ పవర్ స్టేషన్‌లో 4,200 మెగావాట్ల సామర్థ్యంతో రామగుండం ఎన్టీపీసీ దేశంలోనే రెండో అతిపెద్ద విద్యుదుత్పత్తి సంస్థగా నిలిచింది. ఈ విషయాన్ని రామగుండం ఎన్టీపీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు మంగళవారం వెల్లడించారు. నాలుగు దశాబ్దాలుగా తెలంగాణ, ఇతర రాష్ట్రాలకు నిరంతర విద్యుత్‌ను సరఫరా చేస్తున్న ఈ ప్రాజెక్టు చరిత్రలో ఒక మైలురాయిగా నిలువడానికి ఉద్యోగులు, కార్మికుల వల్లే ఇది సాధ్యమైందన్నారు. 40 ఏండ్ల క్రితం 200 మెగావాట్లతో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ప్రస్తుతం 2,600 మెగావాట్లకు విస్తరించింది. అలాగే 800 మెగావాట్ల మొదటి యూనిట్‌ను మార్చి 1, 2023న ప్రధాని నరేంద్ర మోదీ వాణిజ్య కార్యకలాపాలకు ప్రారంభించగా.. తాజాగా సోమవారం (ఈ నెల 4న) 800 మెగావాట్ల రెండో యూనిట్‌ను వర్చువల్ ద్వారా మోదీ దేశానికి అంకితం చేశారన్నారు.

## పాలనాపరమైన సమస్యల్లేవ్ పాలనాపరమైన సమస్యల్లేవని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ స్పష్టం చేసింది

**న్యూఢిల్లీ :** పాలనాపరమైన సమస్యల్లేవని ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) సోమవారం బంగారం రుణాలను ఇవ్వరాదంటూ ఈ సంస్థకు ఆంక్షలు విధించిన నేపథ్యంలో మంగళవారం సదరు కంపెనీ స్పందించింది. 'సంస్థలో పాలనాపరమైన సమస్యల్లేవని నిస్సందేహంగా చెప్తున్నాం. ఇవన్నీ కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలే. మిక్కిలి ప్రాధాన్యతతో వీటిని పరిష్కరిస్తాం. వెంటనే ఈ సమస్యను తీర్చడానికి గట్టి చర్యలు తీసుకుంటాం. బంగారం రుణాలు మినహా సంస్థ నుంచి అందుతున్న ఇతర సేవలు కొనసాగుతాయి.' అని అనలిస్టులతో జరిగిన ఓ కాన్ఫరెన్స్ కాల్‌లో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ తెలియజేసింది. 'ఆర్బీఐ తీసుకునే చర్యలు కాస్త కఠినంగానే ఉండొచ్చు. కానీ మా గోల్డ్ లోన్ కస్టమర్లకు సంబంధించి ఆర్బీఐ నుంచి మేము అందుకున్న ఫిర్యాదులు 135 మాత్రమే. నిజానికి మా వ్యాపార పరిమాణంతో పోల్చితే ఇవి చాలాచాలా తక్కువ' అని కూడా
ఈ సందర్భంగా సంస్థ యాజమాన్యం చెప్పింది. ఐఐఎఫ్ఎల్ గోల్డ్ లోన్ పోర్ట్‌ఫోలియోలో పలు పర్యవేక్షణా లోపాలను ఆర్బీఐ గుర్తించింది. దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆంక్షల నిర్ణయం తీసుకున్నది. తక్షణమే గోల్డ్ లోన్లను ఆపే యాలని ఆదేశించింది.20 శాతం క్షీణించిన షేర్లుసంస్థపై ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లలో ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ షేర్లు కుప్పకూలాయి. మంగళవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)లో ఐఐఎఫ్ఎల్ షేర్ విలువ ఏకంగా 20 శాతం పతనమై రూ.478.5 వద్ద ముగిసింది. ఈ ఒక్కరోజే రూ.119.60 దిగజారింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ ఎస్ఈ)లోనూ 19.99 శాతం క్షీణించి రూ.477.75 వద్ద నిలిచింది. సోమవారం ముగింపుతో చూస్తే రూ.119.40 తగ్గినైట్టెంది. ఆర్బీఐ ఆంక్షలతో మదుపరులు భయాందోళనకు గురయ్యారని, అందుకే అమ్మకాల ఒత్తిడిలోకి వెళ్లారని ట్రేడింగ్ సరళిని నిపుణులు విశ్లేషిస్తున్నారు.

## మోదుగ పూల సోయగం.. కనువిందుగా..!



**హైదరాబాద్ :** ఆకులు రాలి, అనేక చెట్లు మోడువారగా, మోదుగ చెట్లు మాత్రం నిండుగా పూలతో కను విందు చేస్తున్నాయి. సిద్దిపేట జిల్లా మద్దూ రుధూళిమిట్ట మండలాల్లోని పొలం గట్లపై ఉన్న మోదుగ చెట్లు గుత్తులు గుత్తులుగా పూల తో గుబాళిస్తున్నాయి. ఈ మోదుగ పూలను గోగుపూలు, అగ్గిపూలు, ఎర్రని పూలగా గ్రామా లలో పిలు స్తుంటారు.
శివరాత్రికి ముందు పూచేటువంటి ఈ మోదుగ పూలు శివునికి అత్య ంత ప్రీతికరమని పురాణాలు చెబుతున్నాయి. గ్రామీణ ప్రాంతాలలో హెూళీ పండుగకు పిల్లలు మోదుగ పువ్వును ఉడక బెట్టి రంగు తయారు చేసి ఒకరిపై ఒకరూ చల్లుకుంటారు. మోదుగ పూలలో ఎన్నో ఔషదగుణాలు ఉన్నాయని పెద్దలు చెబుతుంటారు.

## 12 నుంచి రంజాన్ మాసం ప్రారంభం.. ముస్లిం ఉద్యోగులకు గుడ్‌న్యూస్



**హైదరాబాద్ :** పవిత్ర రంజాన్ మాసం మార్చి 12వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అన్ని ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులతో పాటు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు గంట ముందే ఇంటికి వెళ్లేలా వెసులుబాటు కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 12 నుంచి ఏప్రిల్ 14వ తేదీ వరకు ముస్లిం ఉద్యోగులు సాయంత్రం 4 గంటలకే తమ విధులు ముగించుకుని ఇంటికి వెళ్లొచ్చని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నెలవంక దర్శనం మరుసటి రోజు నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభం కానున్నాయి.ఇస్లాంలో రంజాన్ మాసానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. దివ్య గ్రంథమైన పవిత్ర ఖురాన్ ఈ మాసంలోనే దివి నుంచి భువిపైకి అవతరించింది. దీనికి ప్రతీకగా ఈ మాసంలో ఉపవాసాలను ఆచరిస్తారు. రంజాన్ మాసంలో సూర్యోదయానికి ముందు ముస్లింలు ఉపవాస దీక్షను ప్రారంభించి ప్రార్థనల్లో పాల్గొంటారు. సాయంత్రం సూర్యాస్తమయం అనంతరం ఉపవాస దీక్షను విరమిస్తారు.

## ల్యాండ్ ఫర్ జాబ్ కేసులో అనుబంధ ఛార్జిషీట్ దాఖలు చేసిన సీబీఐ..!




**హైదరాబాద్ :** రైల్వే భూములకు సంబంధించిన కుంభ కోణంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ బుధవారం ఢిల్లీ కోర్టులో అనుబంధ ఛార్జి షీట్‌ను దాఖలు చేసింది. ఈ ఛార్జిషీట్‌లో బిహా ర్ మాజీ సీఎం, ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబీకులతో పాటు మరి కొందరి పేర్లున్నాయి. న్యాయమూర్తి విశాల్ గోగానే ప్రత్యేక ప్రత్యేకోర్టులో సీబీఐ అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేసింది.

## సందేశ్‌ఖలి ఘటన : దీదీ సర్కార్‌పై భగ్గుమన్న కేంద్ర మంత్రి హర్దీప్ పూరి




**కలకత్తా :** పశ్చిమ బెంగాల్ పోలీసులు పాలక పార్టీకి వత్తాసు పలుకుతున్నారని రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దిగజారిందని కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి బుధవారం ఆరోపించారు. షాజహాన్ షేక్‌ను సీబీఐకి అప్పగించాలని కలకత్తా హైకోర్టు ఉత్తర్వులను తృణమూల్ కాంగ్రెస్ సర్కార్ పెడచెవిన పెట్టడం సిగ్గుచేటని అన్నారు. రాష్ట్ర పోలీసులు పూర్తిగా పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు.సందేశ్‌ఖలి ఘటనలో 55 రోజులైనా షాజహాన్‌ను అరెస్ట్ చేయకపోవడం దారుణమని అన్నారు. షాజహాన్‌ను అప్పగించకుండా ఈ కేసు కేంద్ర దర్యాప్తునకు వెళ్లరాదని చెబుతున్నారని ఆరోపించారు. షాజహాన్ షేక్ వ్యవహారానికి టీఎంసీ రాజకీయ రంగు పులుముతోందని అన్నారు. నిందితుడు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లడం తాను తొలిసారి చూస్తున్నానని చెప్పారు.సీబీఐకి దర్యాప్తును అప్పగించాలన్న కోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడం ఇదే తొలిసారని మంత్రి పేర్కొన్నారు. సందేశ్‌ఖలి కేసులో భూఆక్రమణలు, బెదిరింపులు, లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న షాజహాన్ షేక్‌ను బుధవారం సాయంత్రం లోగా సీబీఐకి అప్పగించాలని కలకత్తా హైకోర్టు రాష్ట్ర సీఐడీని ఆదేశించింది.

## తిరుపతి జూలో ఆడ సింహం మృతి



**తిరుపతి :** తిరుపతి వేంకటేశ్వర జంతు ప్రదర్శనశాల ఏడు సంవత్సరాల ఆడ సింహం అనారోగ్యంతో మృతి చెందింది . సింహానికి పెల్విస్‌లో ట్యూమర్లు, తోక వద్ద తీవ్ర గాయం కారణంగా వైద్యులు చికిత్సను అందజేశారు. గత ఏడాదిన్నరగా వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతుంది. ఈ గాయం తీవ్రం కావడంతో శస్త్ర చికిత్స చేశారు.సింహం గత నాలుగు రోజుల నుంచి ఆహారం, నీరు తీసుకోవడం పూర్తిగా మానేయడంతో చని పో యిందని క్యూరేటర్ సెల్వం తెలిపారు. కాగా అటవీ శాఖ,
జంతు ప్రదర్శన శాల సిబ్బంది సింహం కళేబరాన్ని ఎస్వీ వెటర్నరీ కళాశాలలో పోస్టుమార్టం చేయించారు. సెప్టి సెమి యాతో పాటు డీహైడ్రేషన్‌తో సింహం మరణించిందని వైద్యులు ప్రాథమికంగా నిర్ధారించారు.

## ఫ్లై 91కు ఎయిర్ ఆపరేటర్స్ అనుమతి ఇచ్చిన డీజీసీఏ




**న్యూఢిల్లీ:** కొత్త విమానయాన సంస్థ ఫ్లై 91కు .. డీజీసీఏ అనుమతి ఇచ్చింది. ఎయిర్ ఆపరేటర్స్ సర్టిఫికేట్‌ను ఆ సంస్థకు అందజేసింది. ఫ్లై 91 సంస్థకు మనోజ్ చాకో బ్యాకప్ ఉంది. ఆ ఎయిర్‌లైన్స్ సంస్థకు రెండు ఏటీఆర్-72 విమానాలు ఉన్నాయి. సెప్టెంబర్ వరకు మరో నాలుగు విమానాలు వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక ఆ తర్వాత రాబోయే అయిదేళ్లలో ప్రతి ఏడాది ఆరు టర్బో విమానాలను జోడించనున్నది. మరికొన్ని రోజుల్లోనే తమ ఆపరేషన్స్ స్టార్ట్ చేయనున్నట్లు ఆ సంస్థ చెప్పింది. గోవా, బెంగుళూరు, హైదరాబాద్, అగతి, సింధుదుర్గ్, జల్గావ్, పుణె, నాందేడ్‌లో తమ ఎయిర్ స్టేషన్లను స్టార్ట్ చేయనున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. తొలుత గోవా నుంచి అగతి, బెంగుళూరు నుంచి అగతి మధ్య విమానాలను స్టార్ట్ చేయనున్నారు.

## సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ జనరల్ సెక్రటరీగా ప్రదీప్‌సింగ్ ఠాగూర్



**ఖమ్మం :** సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జాతీయ కార్యదర్శిగా పశ్చిమబెంగాల్‌కు చెందిన ప్రదీప్‌సింగ్ ఠాగూర్ సంయుక్త కార్యదర్శులుగా పోటు రంగారావు(తెలంగాణ), సుభాష్‌దేవ్ (త్రిపుర) ఎన్నికయ్యారు. 21 మందితో సెంట్రల్ కమిటీని ఎన్నుకోగా వారిలో 9 మందితో పొలిట్‌బ్యూరోను ఎన్నుకున్నారు.అదేవిధంగా కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా తెలంగాణకు చెందిన రాయల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం ఖమ్మం నగరంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రదీప్‌సింగ్ ఠాగూర్, పోటు రంగారావు, సుభాష్‌దేవ్ మాట్లాడారు. ఖమ్మం నగరంలో మూడు రోజుల జరిగిన జాతీయ మహాసభలు విజయవంతంగా ముగిశాయన్నారు.2024 సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించడమే తమ పార్టీ లక్ష్యమన్నారు. అఖిలభారత శ్రామికవర్గ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు కృషిచేస్తామని, ఐక్యంగా పోరాడాలని, అన్ని ఫాసిస్టు వ్యతిరేకశక్తులతో ఏకమై 2024 ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు.

## నేనూ జనసేనలో చేరుతున్నా.. వైసీపీ ఎమ్మెల్యే శ్రీనివాసులు



**అమరావతి :** వైసీపీ అధినేత, సీఎం వైఎస్ జగన్ ఆగడాలకు విసిగి జనసేన పార్టీలో చేరనున్నట్లు చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు వెల్లడించారు. బుధవారం చిత్తూరులో మీడియా సమావేశంలో మాట్లాడారు. జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ సమక్షంలో గురువారం పార్టీలో చేరుతున్నానని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి చిత్తూరు నుంచి ఎమ్మెల్యేగా లేదా రాజ్యసభకు అవకాశం ఇస్తానని చెప్పి మోసం చేశారని వాపోయారు.నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని అనేకసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. సొంత నిర్మాణ సంస్థ జేఎంసీ కన్‌స్ట్రక్షన్స్ ద్వారా చేపట్టిన పనులకు బిల్లులు రూ.73 కోట్లు ఆపేశారని పేర్కొన్నారు.

## లంచ్ కోసం మిల్లెట్ డిష్‌లను ట్రై చేయండిలా..!



**హైదరాబాద్ :** 2023ను అంతర్జాతీయ మిల్లెట్ సంవత్సరంగా ప్రకటించిన క్రమంలో రోజువారీ ఆహారంలో మిల్లెట్స్ వినియోగం పెరిగింది. మిల్లెట్స్ బరువు తగ్గడంలో, హైబీపీ నియంత్రణలో ఉపయోగపడతాయని వ్యవసాయ, ప్రాసెస్డ్ ఆహారోత్పత్తుల ఎగుమతుల ప్రోత్సాహక అథారిటీ (అపెడా) పేర్కొంది.తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగినందున మిల్లెట్స్ మధుమేహ ముప్పునూ తగ్గిస్తాయి. మిల్లెట్స్‌లో ఐరన్, జింక్, క్యాల్షియం వంటి పోషకాలతో పాటు ఫైబర్ అధికంగా ఉండటంతో మలబద్ధకం సమస్యనూ నివారిస్తాయి. ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను అందించే మిల్లెట్స్‌ను లంచ్‌లో భాగం చేసుకుంటే అది టేస్టీ ఆప్షన్‌తో పాటు ఆరోగ్యకర ప్రత్యామ్నాయంగా ఉంటుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.ఇక కుట్టు పిండి అని పిలుస్తారు. గోధుమపిండికి ప్రత్యామ్నాయంగా దీన్ని వాడతారు. ఈ పిండితో రొట్టెలు,దోసలు వంటి వాటిని చేసుకొని తింటే ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఈ పిండిలో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉండటంతో పాటు ఇది గ్లూటెన్ రహితంగా ఉంటుంది. ఈ పిండిని సూపర్ ఫుడ్‌గా చెబుతారు. ఇక లంచ్‌కు మెరుగైన మిల్లెట్ వంటకాలను పరిశీలిస్తే..కుట్టు దోశ ,రాజ్‌గిరా కధి,సజ్జ కిచిడి,జొన్న ఉప్మా,రాగి లడ్డూ.

## లక్షద్వీప్‌లో వ్యూహాత్మక నేవీ స్థావరం.. 'ఐఎన్ఎస్ జటాయువు' ప్రారంభం



**న్యూఢిల్లీ:** భారత నౌకాదళం లక్షద్వీప్ దీవుల్లో వ్యూహాత్మక స్థావరాన్ని ఏర్పాటు చేసింది. 'ఐఎన్ఎస్ జటాయువు' నేవీ బేస్‌ను బుధవారం ప్రారంభించింది. లక్షద్వీప్‌లోని మినికాయ్‌లో ఏర్పాటు చేసిన రెండో నేవల్ బేస్ 'ఐఎన్ఎస్ జటాయువు'ను నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ ప్రారంభించారు. లక్షద్వీప్ అడ్మినిస్ట్రేటర్ ప్రఫుల్ పటేల్, సదరన్ నేవల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ వీ శ్రీనివాస్, వెస్ట్రన్ నేవల్ కమాండ్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ జే సింగ్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రామాయణ ఇతిహాసానికి సంబంధించిన జటాయువు పేరు కొత్త నేవీ స్థావరానికి పెట్టినట్లు నేవీ చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్ తెలిపారు. హిందూ మహాసముద్ర ప్రాంతంలో కార్యాచరణ సామర్థ్యాన్ని ఇది చాటుతుందని అన్నారు.కాగా, లక్షద్వీప్ దీవుల్లోని కవరత్తిలో ఇప్పటికే ఐఎన్ఎస్ ద్వీపరక్షక్ పేరుతో నేవల్ బేస్ ఉంది. కొత్తగా ప్రారంభించిన 'ఐఎన్ఎస్ జటాయువు' రెండో నేవల్ బేస్. కొచ్చికి నైరుతి దిశలో 215 నాటికల్ మైళ్ల దూరంలో ఉన్న లక్షద్వీప్ దక్షిణ ద్వీపం మినికాయ్‌లో దీనిని ఏర్పాటు చేశారు. ఐఎన్ఎస్ జటాయువు కమాండెంట్‌గా నేవీ కమాండర్ వ్రత్ బాఘేల్ వ్యవహరించనున్నారు.

## విమానంలో బీడీ కాల్చిన ప్రయాణికుడు.. తర్వాత ఏం జరిగిందంటే?




**ముంబై:** విమానం గాలిలో ఉండగా ఒక ప్రయాణికుడు బీడీ కాల్చాడు. గమనించిన విమాన సిబ్బంది అతడ్ని అదుపులోకి తీసుకున్నారు. విమానం ఎయిర్‌పోర్ట్‌లో ల్యాండ్ కాగానే పోలీసులకు అప్పగించారు. మంగళవారం ఇండిగో విమానం ఢిల్లీ నుంచి ముంబైకి బయలుదేరింది.
విమానం గాలిలో ఉండగా 42 ఏళ్ల ప్రయాణికుడు టాయిలెట్‌లో బీడీ కాల్చాడు. వాసన గమనించిన సిబ్బంది ఆ వ్యక్తిని అడ్డగించి ప్రశ్నించారు. దీంతో బీడీ స్మోక్ చేసినట్లు అతడు ఒప్పుకున్నాడు.కాగా, ముంబై ఎయిర్‌పోర్ట్‌లో ఇండిగో విమానం ల్యాండ్ కాగానే విమానాశ్రయంలోని పోలీసులకు ఆ వ్యక్తిని అప్పగించారు. దీంతో అతడ్ని అరెస్ట్ చేశారు. విమానం, ప్రయాణికుల భద్రతకు ముప్పు కలిగించడం వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. విమానంలో సిగరెట్, బీడీ స్మోక్ చేసిన సంఘటనలుగతంలో జరిగాయి.

## నిధుల కేటాయింపుపై మోదీ అసత్యాలు : ఎంకే స్టాలిన్

**తమిళనాడు:** తమిళనాడుకు నిధుల కేటాయింపుపై ప్రధాని నరేంద్ర మోదీ అసత్యాలు



చెబుతున్నారని సీఎం ఎంకే స్టాలిన్ బుధవారం ఆరోపించారు. ఏయే లబ్ధిదారులకు నిధులు కేటాయించారో ప్రధాని మోదీ వెల్లడించాలని ఆయన సవాల్ విసిరారు. ఎవరెవరికి మీరు నిధులు పంపిణీ చేశారో వారి వివరాలు వెల్లడిస్తే ఆయా వ్యక్తులకు ఏమైనా ఆర్థిక సాయం అందిందా లేదా అని తాము విచారణ చేస్తామని స్టాలిన్ పేర్కొన్నారు. విపత్తు సమయంలో రాష్ట్రానికి కేంద్రం నిధులు కేటాయించలేదని స్టాలిన్ మోదీ సర్కార్‌పై విరుచుకుపడ్డారు.
తమిళనాడులోని ఎనిమిది జిల్లాల ప్రజలు రెండు జాతీయ విపత్తుల్లో తీవ్రంగా దెబ్బతిన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రకృతి విపత్తుల సాయం కోసం తాము 37,000 కోట్ల నిధులు కోరినా ప్రధాని మోదీ తమిళనాడు ప్రజలకు కనీసం ఒక్క రూపాయి సాయం కూడా విదల్చలేదని స్టాలిన్ ఆరోపించారు. అయినా ప్రధాని మోదీ అసత్యాలు ఎందుకు ప్రచారం చేస్తున్నారని సీఎం ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సాయం చేయకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వ, రాష్ట్ర విపత్తు నిధుల నుంచి తమిళనాడు ప్రభుత్వం రూ. 3500 కోట్లు కేటాయించిందని స్టాలిన్ గుర్తుచేశారు.ఇక ఇటీవల చెన్నై పర్యటనలో ప్రధాని నరేంద్ర మోదీ డీఎంకేపై ఆరోపణలు గుప్పించారు. తుపాను సందర్భంగా డీఎంకే నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించిన మోదీ ప్రజలకు సాయం చేయాల్సింది పోయి వారి కష్టాలను మరింత పెంచిందని దుయ్యబట్టారు. వరద సాయం మరిచిన డీఎంకే నేతలు మీడియా మేనేజ్‌మెంట్‌లో మునిగితేలారని ఎద్దేవా చేశారు. కేంద్రం నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేస్తోందని, దీంతో డీఎంకే నేతలకు దిక్కుతోచడం లేదని అన్నారు.

## 2031 నాటికి ఎగువ మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఎదగనున్న భారత్



**హైదరాబాద్ :**రానున్న ఆర్థిక సంవత్సరంలో భారత్ ఎకానమీ 6.8 శాతం వృద్ధి రేటు సాధిస్తుందని రేటింగ్స్ ఏజెన్సీ క్రిసిల్ అంచనా వేసింది. 2031 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని పేర్కొంది. భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగేందుకు చేపట్టే చర్యలు, సంస్కరణల వెన్నుదన్నుతో 2031 నాటికి భారత్ ఈ కీలక మైలురాయిని అధిగమిస్తుందని క్రిసిల్ అంచనా వేసింది.పస్తుత ఆర్థిక సంసత్సరంలో అంచనాలకు మించి 7.6 శాతం వృద్ధితో దేశ జీడీపీ 2025 ఆర్థిక సంవత్సరంలో 6.8 శాతం వృద్ధి సాధించే అవకాశం ఉందని క్రిసిల్ ఇండియా అవుట్‌లుక్ నివేదిక పేర్కొంది. 2025 నుంచి 2031 వరకూ ఏడు సంవత్సరాల్లో భారత్ ఎకానమీ 5 లక్షల కోట్ల డాలర్లను దాటి 7 లక్షల కోట్ల డాలర్లకు చేరుతుందని అంచనా వేసింది.రాబోయే 7 ఏండ్లలో భారత్ ఈ ఘనతను సాధిస్తుందని పేర్కొంది. ఈ కాలంలో భారత్ సగటు వృద్ధి 6,7 శాతంతో ప్రపంచంలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని క్రిసిల్ నివేదిక స్పష్టం చేసింది. 2031 నాటికి భారత్ ఎగువ మధ్య ఆదాయ గ్రూప్‌లో చేరుతుందని, అప్పటికి దేశ తలసరి ఆదాయం రూ. 3,73,500కు చేరుతుందని పేర్కొంది.

## ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని కోరుతున్న ఐబీఎం




**హైదరాబాద్ :**ఉద్యోగుల సంఖ్యను కుదించాలని యోచిస్తున్న ఐబీఎం ఉద్యోగులను స్వచ్ఛందంగా రాజీనా మా చేయాలని కోరుతోంది. కంపెనీలో పని చేయాలని కోరుకోని వారు స్వచ్ఛందంగా తప్పు కోవచ్చని ఐబీఎం చెబుతోంది. ఐబీఎం నుంచి బయటకు వెళ్లాలని కోరుకోని ఉద్యోగులను మాత్రం కంపెనీ తొలగించాలని అనుకోవడం లేదని ఓ వార్తా కథనం వెల్లడించింది.ఉద్యోగుల సంఖ్యను కుదించే క్రమంలో ఐబీఎం ధోరణిలో మార్పు కనిపిస్తోంది. స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని భావించే ఉద్యోగులు ముందుకు రావాలని ఐబీఎం కోరుతోంది. ఉద్యోగుల సంఖ్యను తగ్గించే క్రమంలో కంపెనీ చే పట్టే చర్యల్లో ఇది ఓ భాగమని చెబుతున్నారు. ఐబీఎం ఈ చర్యను రిసోర్స్ యాక్షన్‌గా అభి వర్ణిస్తోంది.గత నెలలో నాలుగో త్రైమాసిక ఎర్నింగ్స్ కాల్ సందర్భంగా స్వచ్ఛంద రాజీనామాల ప్రతిపాదనపై కంపెనీ సంకేతాలు పంపింది. కంపెనీని వీడటం ఇష్టం లేని వారిని లేఆఫ్స్‌తో తొలగించడం కంటే స్వచ్ఛందంగా తప్పుకునే ఉద్దేశం ఉన్న ఉద్యోగులను గుర్తించాలనే ఉద్దేశ ంతో ఐబీఎం ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చింది. అయితే స్వచ్ఛంద రాజీనామాల పేరిట ఎంత మంది ఉద్యోగులను కంపెనీ టార్గెట్ చేసిందనే వివరాలు వెల్లడికాలేదు.

## భారీ నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్‌లు



**హైదరాబాద్ :**అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల మధ్య బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాలతో ప్రారంబ ఁమయ్యాయి. ఉదయం 11:15 గంటల సమ యంలో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ 201 పాయింట్ల నష్టంతో 73,475 వద్ద ట్రేడవుతోంది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ 83 పాయింట్లు తగ్గి 22,272 దగ్గర కొనసాగుతోంది.సెన్సెక్స్-30 సూచీలో రిలయన్స్, ఎల్ అండ్ టీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, టాటా మోటార్స్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎస్‌బీఐ, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎన్‌టీపీసీ, బజాజ్ ఫిన్‌సర్వ్ షేర్లు లాభాల్లో ట్రేడవు తున్నాయి.

టెక్ మహీంద్రా, టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో, హెచ్‌సీఎల్ టెక్, హెచ్‌యూఎల్, పవర్‌గ్రిడ్, టైటన్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ షేర్లు నష్టాల్లో నడుస్తున్నాయి.అమెరికా మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలతో ముగియడం, ఇవాళ ఆసియా- పసిఫిక్ ప్రధాన సూచీలూ కూడా ప్రతికూలంగానే ఉండటం, బిట్‌కాయిన్, బంగారం ధరలు రికార్డు గరిష్ఠాలకు చేరడం దేశీయ స్టాక్ మార్కెట్‌లపై ప్రభావం చూపింది. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం నికరంగా రూ.574.28 కోట్ల విలువ చేసే షేర్లను కొనుగోలు చేశారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.1,834.61 కోట్ల స్టాక్స్‌ను కొన్నారు.

## 3 లక్షల కోట్లకు మీడియా ఎంటర్‌టైన్‌మెంట్



**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా మీడియా అండ్ ఎంటర్‌టైన్‌మెంట్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నది. 2023లో 8.1 శాతం వృద్ధితో రూ.2.32 లక్షల కోట్లకు చేరుకోగా, ఈ ఏడాది రూ.2.55 లక్షల కోట్లకు చేరుకుంటుందని ఫిక్కీ, ఈవై మంగళవారం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. వచ్చే ఏడాది చివరినాటికి ఈ రంగం రూ.3 లక్షల కోట్లు దాటనున్నదని అంచనావేస్తున్నది.డిజిటల్ మీడియా జోషే కారణం. 2022లో రూ.70,900 కోట్లుగా ఉన్న టెలివిజన్ రంగం ఆ తర్వాతి ఏడాదిలో 1.83 శాతం తగ్గి రూ.69,900 కోట్లకు పడిపోయింది. అలాగే 2023లో రూ.65,400 కోట్లుగా ఉన్న డిజిటల్ మీడియా రంగం అంచనావేస్తున్నది.

# సైబర్ దాడితోనే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సర్వీసులు డౌన్..?!

**న్యూఢిల్లీ :**ప్రపంచవ్యాప్తంగా మంగళవారం వాట్సాప్ మినహా మెటా సేవలన్నీ నిలిచిపోయాయి. ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, థ్రెడ్ సేవలు ప్రభావితమయ్యాయి. భారత్‌తో పాటు పలు దేశాల్లో దాదాపు గంటన్నర వరకు వినియోగదారులు మెటా సర్వీసెస్ నిలిచిపోవడంతో ఇబ్బందులకు గురయ్యారు. సోషల్ మీడియా అకౌంట్లు పని చేయకపోవడంతో ఏం జరుగుతుందో తెలియక ఆందోళన చెందారు.ప్రస్తుతం సేవలు పునరుద్ధరించినా.. సర్వీసులు నిలిచిపోవడానికి మెటా కంపెనీ ఇప్పటి వరకు ఖచ్చితమైన కారణాలను మాత్రం వెల్లడించలేదు. సర్వీసులు నిలిచిపోయిన సమయంలో యూజర్స్ టైమ్‌లైన్ రిఫ్రెష్ కాకపోవడంతో పాటు చాలా అకౌంట్లు ఆటోమేటిక్‌గా లాగ్ అవుట్ అయ్యాయి. సేవలు స్తంభించిపోవడానికి సైబర్ అటాక్ కారణంగా భావిస్తున్నారు. కొద్దిరోజుల కిందట అమెరికాలో జరిగిన సైబర్ దాడిలో ఈ అంతరాయం సైతం భాగమేనని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు.చైనా హ్యాకర్ల హస్తం..!భారత్‌లో కేవలం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ మెస్సెంజర్, థ్రెడ్స్ సేవలు నిలిచిపోయినప్పటికీ.. అమెరికాలో ఇతర కంపెనీలకు చెందిన సేవలను సైతం స్తంభించాయి. ఈ అంతరాయం వెనుక సైబర్ దాడి జరిగినట్లుగా అనుమానిస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. ఇటీవల అమెరికాలో హెల్త్‌కేర్ సిస్టమ్‌పై సైబర్ దాడి జరిగిందని, ఆ తర్వాత చాలా ఆసుపత్రులు ప్రజల మెడిక్లెయిమ్‌లను బిల్లు చేయలేకపోయిన విషయం తెలిసిందే.హెల్త్‌కేర్ పేమెంట్ సిస్టమ్‌పైనే ఈ దాడి జరిగింది. ఈ దాడి ఘటన అనంతరం మెటా సర్వీసులకు అంతరాయం కలుగగా.. సైబర్ దాడితో ముడిపడి ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. హెల్త్‌కేర్ పేమెంట్ సిస్టమ్‌పై సైబర్ దాడి నేపథ్యంలో అమెరికాలో




సేవలు కుప్పకూలిపోయాయి. ఈ దాడిలో చైనీస్ హ్యాకర్ల హస్తం ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు.

# దేశీయ స్టాక్ మార్కెట్ల దూకుడు..

### 74వేల మార్క్‌ను దాటిన సెన్సెక్స్.. ఆల్‌టైమ్ హైకి నిఫ్టీ..!

**న్యూఢిల్లీ :**దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి జీవితకాల గరిష్ఠానికి చేరా యి. సెన్సెక్స్ తొలిసారిగా 74వేల మార్క్‌ను దాటింది. అదే సమ యంలో నిఫ్టీ సైతం తొలిసారిగా సరికొత్తగా రికార్డు స్థాయిలో ఆల్‌టైమ్ హైకి చేరింది. క్రితం సెషన్‌తో పోలిస్తే బుధవారం ఉదయం స్టాక్ మార్కెట్లు నష్టాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత కొద్దిసేపటికే సూచీలు కోలుకొని లాభాల్లోకి వెళ్లాయి. చివరి వరకు అదే జోరును కొనసాగించాయి. సెన్సెక్స్ ఉదయం 73, 587.70 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఒక దశలో 73,321.48 పాయింట్ల కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఇంట్రా టాడేలో 74,151.27 పాయింట్ల గరిష్ఠానికి చేరుకొని సరికొత్త రికార్డును నెలకొల్పింది. చివరకు 408.86 పాయింట్ల లాభ ంతో 74,085.99 పాయింట్ల వద్ద ముగిసింది.నిఫ్టీ సైతం క్రితం సెషన్‌తో పోలిస్తే నష్టాల్లోనే మొదలైంది. 22,327.50 పాయింట్ల వద్ద నష్టాల్లో ప్రారంభం కాగా.. ఒక దశలో 22,224.35 పాయింట్లకు పడిపోయింది. ఆ తర్వాత 22,497.20 పాయింట్ల గరిష్ఠాన్ని



నమోదు చేసి తొలిసారిగా జీవితకాల గరిష్ఠానికి పెరిగింది. చివరకు 22,497.20 పాయింట్ల లాభంతో 22,474.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 508 షేర్లు పురోగమించగా, 2820 షేర్లు క్షీణించాయి మరియు 53 షేర్లు మారలేదు. నిఫ్టీలో బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్ మరియు ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ టాప్ లాభపడగా, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బీపీసీఎల్ నష్టపోయాయి.సెక్టార్లలో బ్యాంక్ ఇండెక్స్ 1 శాతం, ఫార్మా, ఐటీ సూచీలు 0.7 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు చమురు, గ్యాస్, పవర్, రియాల్టీ 1 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2 శాతం క్షీణించాయి. ట్రేడింగ్‌లో దాదాపు 508 షేర్లు పురోగమించగా.. 2,820 షేర్లు క్షీణించాయి. మరో 53 షేర్లు మాత్రం మారలేదు.

నిఫ్టీలో బజాజ్ ఆటో, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ లాభపడ్డాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ, ఓఎన్‌జీసీ, బీపీసీఎల్ నష్ట పో యాయి. బ్యాంక్ ఇండెక్స్ ఒక శాతం, ఫార్మా, ఐటీ సూచీలు 0. 7 శాతం చొప్పున పెరిగాయి. మరోవైపు చమురు, గ్యాస్, ప వర్, రియాల్టీ ఒకశాతం చొప్పున పతనమయ్యాయి. బీఎస్‌ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 0.6 శాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 2శాతం పడిపోయాయి.

# భారీగా పెరిగిన బంగారం ధరలు.. తులం ఎంతంటే..!

**న్యూఢిల్లీ :** బంగారం ధరలు రివ్వున దూసుకెళ్లాయి. ఈ క్రమంలోనే స్పాట్ మార్కెట్‌లో సరికొత్త రికార్డు స్థాయిని చేరాయి. మంగళవారం ఒక్కరోజే 24 క్యారెట్ తులం రేటు ఏకంగా రూ.800 ఎగబాకింది. దీంతో 10 గ్రాముల పుత్తడి విలువ దేశ రాజధాని ఢిల్లీలో ఆల్‌టైమ్ హైని తాకుతూ రూ.65,000లుగా నమోదైంది. సోమవారం ఇది రూ.64,200లుగానే ఉన్నది. అంతర్జాతీయ పరిణామాలు భారతీయ మార్కెట్‌ను ప్రభావితం చేసినట్టు తాజా ట్రేడింగ్ సరళిని నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ జూన్‌లో వడ్డీరేట్లను తగ్గించబోతున్నదన్న ఊహాగానాలు పెరిగాయని చెప్తున్నారు. ఈ నేపథ్యంలోనే గత మూడు రోజుల్లో ఎంసీఎక్స్‌లో రేట్లు రూ.2, 400లకుపైగా పెరిగాయంటున్నారు.హైదరాబాద్‌లోనూ పసిడి ధరలు పరుగులు పెట్టాయి. 24 క్యారెట్ 10 గ్రాములు రూ.760 ఎగిసి రూ.64,850గా ఉన్నది. 22 క్యారెట్ రూ.700 పెరిగి రూ.59,450కి చేరింది. నిజానికి గతకొద్ది రోజులుగా బంగారం ధరలు పెరుగుతూపోతున్నాయి. ఈ నెల 2న కూడా తులం ధర రూ.930 పుంజుకున్నది. అంత



కుముందు రోజు రూ.330 పెరుగగా, వారం రోజుల్లో 24 క్యారెట్ రేటు రూ.2,020 ఎగిసింది. 22 క్యారెట్ కూడా రూ.1,860 ఎగబాకింది.వెండి ధరలూ..వెండి ధరలూ పుంజుకున్నాయి. ఢిల్లీలో కిలో ధర రూ.900 ఎగిసి రూ.7 4 ,900లను తాకింది. ఇక హైదరాబాద్‌లోనైతే రూ.1,200 ఎగబాకి రూ.78,200లకు చేరింది. సాధారణ వినియెాగదారులతోపాటు ఇండస్ట్రీ వర్గాల నుంచి పెరిగిన డిమాండ్ కలిసొచ్చినట్టు ట్రేడర్లు చెప్తున్నారు. ఇక గ్లోబల్ మార్కెట్ విషయానికొస్తే.. ఔన్సు గోల్డ్ 2,110 డాలర్లుగా ఉన్నది. గత ముగింపుతో చూస్తే 1 శాతం పెరిగింది. వెండి ఔన్సు 23.88 డాలర్లు పలికింది. అంతకుముందు 23.09 డాలర్లుగా ఉన్నది. 'అంతర్జాతీయ మార్కెట్‌లో డాలర్, ఈక్విటీలు స్థిరంగా సాగుతున్నా.. ఫెడ్ రిజర్వ్ వడ్డీరేట్ల కోతలతో ఇన్వెస్టర్లు బం గారం, వెండిపై పెట్టుబడుల దిశగా కదులుతున్నారు' అని జేఎం ఫైనాన్షియల్ ఉపాధ్యక్షుడు ప్రణవ్ మేర్ అంటు న్నా రు.దేశీయ స్పాట్ మార్కెట్‌లో బంగారం ధరలు మునుపెన్నడూ లేనివిధంగా కొత్త రికార్డు స్థాయికి చేరాయి. మంగళవారం ఢిల్లీలో 24 క్యారెట్ 10 గ్రాముల గోల్డ్ రేటు ఏకంగా రూ.65,000లు పలికింది. ఈ ఒక్కరోజే రూ.800 పెరిగింది.

–సౌమిల్ గాంధీ, హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ విశ్లేషకులుఅమెరికాలో పారిశ్రామిక మందగమనం సంకేతాలు, నెమ్మదించిన రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు బంగారం ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి.

# 650 కిలోమీటర్ల మైలేజీ చైనాకు చెందిన

### ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..


**న్యూఢిల్లీ :** చైనాకు చెందిన ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ బీవైడీ..దేశీయ మార్కెట్లోకి నయా మాడల్‌ను పరిచయం చేసింది. మూడు వెర్షన్లలో లభించనున్న ఈ సరికొత్త కారు ప్రీమియం ఫీచర్లు, సింగిల్ చార్జింగ్‌తో 650 కిలోమీటర్ల మైలేజీ ఇవ్వనున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. కేవలం 15 నిమిషాల చార్జింగ్‌తో 200 కిలోమీటర్లు ప్రయాణించే ఈ మాడల్‌ను తొలుత బుకింగ్ చేసుకున్న కొనుగోలుదారులకు హెూమ్ చార్జర్, వ్యారెంటీ ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు కంపెనీ తెలిపింది. 'సీల్' ఎలక్ట్రిక్ సెడాన్ పేరుతో విడుదల చేసిన ఈ మాడల్



ప్రారంభ ధర రూ.41 లక్షలుగా నిర్ణయించిన సంస్థ..ప్రీమియం వెర్షన్ రూ.45.55 లక్షలు, సెడాన్ రకం రూ.53 లక్షలకు లభించనున్నది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఎలక్ట్రానిక్ హైడెన్ ఫ్లష్ డోర్, 15.6 అంగుళాల టచ్‌స్క్రీన్, ఆటోమేటిక్‌గా వర్షం సెన్సింగ్ వైపర్స్,

ఏసీ వెంట్స్ మార్చుకునే విధంగా డిజైన్ చేసింది. అదనపు స్థలం, భద్రత, పనితీరు ఆధా రంగా రూపొందించిన మూడో మాడల్ ఇదేనని బీవైడీ ఇండి యా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సంజయ్ గోపాలకృష్ణన్ తెలిపారు.

# శర్వానంద్ త్రిబుల్ బొనాంజా.. 37 క్రేజీ లుక్ వైరల్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ఒకే రోజు వరుసగా సినిమాల అప్‌డేట్స్ ఇస్తూ మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నాడు. ఇప్పటికే 36 సినిమాలకు సంబంధించిన వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌ను ఖుషీ చేసిన శర్వానంద్.. తాజాగా 37 ప్రాజెక్టుకు సంబంధించిన ప్రకటన కూడా చేసి.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్నాడు. సామజవరగమన ఫేం రామ్ అబ్బరాజు దర్శకత్వంలో తాజా చిత్రాన్ని చేస్తున్నాడు శర్వానంద్.ఈ టాలెంటెడ్ హీరోకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రేమ, నవ్వుల కలయికను ఇదివరకెన్నడూ లేని విధంగా సెలబ్రేట్ చేసుకునేందుకు రెడీగా ఉండండి. అద్భుతమైన ఫన్ రైడ్.. అంటూ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సరికొత్త న్యూస్‌ను అందరితో పంచుకుంది. తాజా లుక్ నెట్టింట వైరల్ అవుతోంది.బర్త్ డే సందర్భంగా శర్వానంద్ టీం 36కు సంబంధించిన నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో నేడు ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు.మరోవైపు గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. 36 లాంఛింగ్ స్టిల్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో నటిస్తోన్న శర్వానంద్ 35 చిత్రానికి మనమే టైటిల్‌ను ఫైనల్ చేశారని తెలిసిందే. ఈ మూవీ ఫస్ట్ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది.



# భారతీయులంతా సిగ్గుపడాలి.. స్పెయిన్ మహిళ గ్యాంగ్‌రేప్‌పై చిన్మయి



స్పెయిన్‌కు చెందిన టూరిస్టు మహిళ‌పై కొంత మంది యువకులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద తాజాగా స్పందించారు. ఈ ఘటనతో భారతీయులంతా సిగ్గుపడాలని అన్నారు.

శుక్రవారం జార?ండ్‌లోని దుంకా జిల్లాలో స్పెయిన్‌కు చెందిన మహిళపై కొంత మంది యువకులు సామూహిక లైంగిక దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. స్పెయిన్‌కు చెందిన జంట అంతర్జాతీయ టూర్‌లో భాగంగా బంగ్లాదేశ్ నుంచి ద్విచక్ర వాహనంపై దుంకా వచ్చారు. వీరు హన్సిదిహా పోలీసుస్టేషన్ పరిధిలోని కురుమహత్‌లో శుక్రవారం రాత్రి ఒక గుడారంలో ఉండగా.. అక్కడకు వచ్చిన నిందితులు బాధితురాలిపై అఘాయిత్యానికి పాల్పడ్డారు.ఈ ఘటనపై దేశవ్యాప్తంగా పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇక సమాజంలో మహిళలపై జరుగుతున్న దారుణాల గురించి నిత్యం గొంతెత్తే చిన్మయి సైతం ఈ ఘటనపై సీరియస్ అయ్యారు. 'కొంత మంది భారతీయులు ఒలింపిక్‌లో పతకాలను గెలుచుకున్నప్పుడు భారతీయులంతా గర్వప డతారు. అలానే కొంతమంది పురుషులు అత్యాచారాలు చేసినప్పుడు భారతీయులంతా కూడా సిగ్గుపడాలి' అంటూ ఘాటుగా స్పందించారు. ఈ మేరకు ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ప్రస్తుతం చిన్మయి చేసిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది.

# శర్వానంద్ అడ్వెంచరస్ రైడ్.. 36 లాంఛింగ్ స్టిల్స్ వైరల్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ముందుగా ప్రకటించినట్టుగానే 36కు సంబంధించిన నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు.గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్దంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. 36 లాంఛింగ్ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది.శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35 చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి మనమే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో శర్వానంద్ పక్కనే చిన్న బాబు కనిపిస్తున్నారు. పాపులర్ బ్యానర్ ఎ ఫుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది.

# హాలీవుడ్ నుంచి మరో క్రేజీ యానిమేషన్ మూవీ..

## అదిరిపోయిన 'ది వైల్డ్ రోబోట్' ట్రైలర్

హాలీవుడ్ దిగ్గజ నిర్మాణ సంస్థ యూనివర్సల్ పిక్చర్స్‌నుంచి మరో క్రేజీ మూవీ రాబోతుంది. ప్రముఖ ఇంగ్లీష్ రచయిత పీటర్ బ్రౌన్ యొక్క 2016 బెస్ట్ సెల్లింగ్ బుక్ 'ది వైల్డ్ రోబోట్' ఈ బుక్‌ను యానిమేషన్ రూపంలో తీసుకు రాబోతుంది యూనివర్సల్ పిక్చర్స్. లుపిటా న్యోంగో, పెడ్రో పాస్కల్, కేథరీన్ ఓ'హారా, బిల్ నిఘీ, ప్రధాన పాత్రల్లో వస్తున్న ఈ చిత్రానికి క్రిస్ సాండర్స్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం




షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం గ్రాఫిక్స్ పనుల్లో బిజీగా ఉంది.ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఇక ఈ ట్రైలర్ గమనిస్తే.. అనుకోకుండా ఒక ఐలాండ్‌లో కొట్టుకువస్తుంది రోబోట్. అయితే రోబోట్‌ను చూసిన జంతువులు తనని వింతగా చూస్తుంటాయి. అయితే ఐలాండ్‌లో ఇరుక్కుపోయిన రోబోట్ అక్కడి జంతువులతో ఎలా కలిసిపోయింది.

అసలు ఆ రోబోట్ అలా ఎక్క డకు వచ్చింది అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫుల్ యాక్షన్ అడ్వెం చర్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది.


# రాక్షసుడ్ని చంపాలంటే బ్రహ్మరాక్షసుడు రావాలి



'అన్ని ఎలిమెంట్స్ ఉన్న కమర్షియల్ ప్యాక్డ్ మూవీ 'భీమా'. ఈ సినిమాలో నా క్యారెక్టరైజేషన్ చాలా కొత్తగా ఉంటుంది' అన్నారు హీరో గోపీచంద్. ఆయన కథానాయకుడిగా రూపొందిన ఈ సినిమాకు ఎ.హర్ష దర్శకుడు. కె.కె.రాధామోహన్ నిర్మాత. ప్రియా భవానీశంకర్, మాళవికశర్మ కథానాయికలు. ఈ నెల 8న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సందర్భంగా గోపీచంద్ విలేకరులతో ముచ్చటిస్తూ చెప్పిన సంగతులివి..'రాక్షసుడ్ని చంపాలంటే బ్రహ్మరాక్షసుడు రావాలి.. ఈ కథ అదే నేపథ్యంలో సాగుతుంది. ఇందులోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్‌ని దర్శకుడు చాలా గొప్పగా ఆవిష్కరించాడు. ప్రతి యాక్షన్ సీక్వెన్స్‌లో అద్భుతమైన ఎమోషన్ ఉంటుంది. అది అందరికీ నచ్చుతుంది.కోవిడ్ టైమ్‌లో దర్శకుడు హర్ష ఓ పోలీస్ కథ చెప్పాడు. ఎందుకో అ కథకు కనెక్ట్ కాలేకపోయాను. ఇంకేదైనా కాప్ సబ్జెక్ట్ ఉంటే తీసుకురమ్మన్నాను. ఎనిమిది నెలల సమయం తీసుకుని ఈ కథ చెప్పాడు. కథ, కథలోని నా కేరక్టరైజేషన్, ఇందులో సెమీ ఫాంటసీ ఎలిమెంట్ నాకు చాలా నచ్చాయి. అలా 'భీమా' మొదలైంది.'భీమా' పాత్రలో గొప్ప ఇంటెన్సిటీ ఉంటుంది. ప్రేమ, ఎమోషన్స్, రొమాన్స్ అన్ని ఎలిమెంట్స్ ఉంటాయి. సినిమా చూసి బయటికి వచ్చాక కూడా కథ మనల్ని వెంటాడుతుంది. అంతటి భావోద్వేగాలతో ఆకట్టుకుంటుంది. ఇక ప్రతి యాక్షన్ సీన్ రోమాంచితంగా అనిపిస్తుంది.గోలీమార్, ఆంధ్రుడు, శౌర్యం చిత్రాల్లో నేను పోలీస్ పాత్రల్ని పోషించాను. అయితే ఆ మూడింటికి పూర్తి భిన్నమైన పోలీస్ పాత్ర ఇది. పోలీస్ క్యారెక్టర్‌లోని సెమీ ఫాంటసీ ఎలిమెంట్స్ చాలా కొత్తగా అనిపిస్తాయి. నా కెరీర్‌లో 'భీమా' ఓ వైవిధ్యమైన చిత్రంగా నిలిచిపోతుందనే నమ్మకం ఉంది.హర్ష అనుభవం ఉన్న దర్శకుడిలా సినిమాను మలిచాడు. ఇందులో స్క్రీన్‌ప్లే గ్రిప్పింగ్‌గా ఉంటుంది. ఓ కొత్త అనుభూతిని ఇచ్చే సినిమా ఇది. ప్రచార చిత్రాలను చూసి ఈ సినిమాను అందరూ 'అఖండ'తో పోలుస్తున్నారు. నిజానికి 'అఖండ'కూ ఈ సినిమాకూ సంబంధం ఉండదు. పరశురామక్షేత్రం నేపథ్యంలో జరిగే కథ ఇది. ఏదేమైనా విడుదలకు ముందు 'అఖండ'తో పోల్చడం సినిమాకు లాభమే అనుకుంటున్నా (నవ్వుతూ).ఈ సినిమాలో హీరోయిన్ల పాత్రలు కథలో చాలా కీలకంగా ఉంటాయి. వాళ్ల పాత్రలకు ఓ పర్పస్ ఉంటుంది. సాంకేతికంగా అన్ని విధాలా సినిమా వండర్ అనిపించేలా ఉంటుంది. నా తదుపరి చిత్రాల గురించి చెప్పాలంటే..శ్రీను వైట్లతో చేస్తున్న సినిమా 30శాతం పూర్తయింది. తర్వాత ప్రసాద్‌గారితో ఓ సినిమా ఉంటుంది. యూవీ క్రియేషన్స్‌లో కూడా ఓ సినిమా ఉంటుంది.

# అసాధ్యమైన కల సాకారం..

## విశ్వక్ సేన్ గామిపై ఎస్ఎస్ రాజమౌళి



టాలీవుడ్ హీరో విశ్వక్ సేన్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం గామి అడ్వెంచరస్ ఫాంటసీ ఫిల్మ్‌గా వస్తోన్న ఈ చిత్రానికి విద్యాధర్ దర్శకత్వం వహిస్తున్నాడు. విశ్వక్ సేన్ అఘోరాగా కనిపించనుండగా.. చాందినీ చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే మేకర్స్ గామి ట్రైలర్‌ను లాంఛ్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమాపై స్టార్ డైరెక్టర్ రాజమౌళి ప్రశంసలు కురిపిస్తూ.. ఓ మెసేజ్‌ను అందరితో పంచుకున్నాడు.అసాధ్యమైన కలలు కానీ వాటిని సాకారం చేయడం కోసం వారి చెమటోడ్చి పని చేశారని.. నిర్మాత కార్తీక్, దర్శకుడు విద్యాధర్ నన్ను కలు సుకుని, ఇంప్రెసివ్ విజువల్స్ సాధించడంలో వారి 4 సంవత్సరాల ప్రయత్నాల గురించి మాట్లాడినప్పుడు నాకు అనిపించింది. మార్చి 8న విడుదల కానున్న గామి టీమ్ మొత్తానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నా అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో రాసు కొచ్చాడు .నే నెవరో.. అసలు ఎక్కడినుంచి వచ్చానో.. నాకీ సమస్య ఎప్పటి నుంచి ఉందో.. ఎంత ప్రయ త్నించినా గుర్తు రావట్లేదు.. అంటూ విశ్వక్‌సేన్ వాయిస్ ఓవర్‌తో సాగుతున్ సంభాషణలు సస్పెన్స్‌గా సాగుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇదివ రకెన్నడూ టచ్ చేయని కథాంశాన్ని సిల్వర్ స్క్రీన్‌పై సరికొత్తగా చూపి ంచబో తు న్నాడా..? అంటూ తెగ చర్చించు కుంటున్నారు ట్రైలర్ చూసిన సినీ జనాలు.ఇటీవలే గామి మేకింగ్ వీడియోను విడుదల చేయగా.. ఒక మనిషి తన భయాన్ని జయించటానికి చేసే అసాధ్యమైన, తెలియని ప్రయాణం అంటూ విశ్వక్‌సేన్, చాందినీ చౌదరి మంచు కొండల్లో అన్వేషణలో ఉన్న లుక్‌తోపాటు మేకింగ్ విజువల్స్ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాయి.గామి వరల్డ్ వైడ్‌గా మార్చి 8న విడుదల కానుంది.

ఈ చిత్రంలో ఎంజీ అభినయ, మహ్మద్ సమద్, దయానంద్ రెడ్డి, హారికా ఇతర కీలక పాత్రలు పోషిస్తుండగా వీ సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews@gmail.com, e-mail : gbuchireddy79@gmail.com